## సాహిత్యం వివరాలు

| | | |
|---|---|---|
| 1. | ఐశ్వర్యము యొక్క మానసికస్థితి | 300.00 |
| 2. | శ్రీమహాకాల చక్రవర్తీ యంత్ర ధ్యానము | 100.00 |
| 3. | నవ్యయుగావతరణకు ఏకాదశ పుష్పాలు | 140.00 |
| 4. | నవయుగ సాహిత్యము | 180.00 |
| 5. | పరివ్రాజకుల కరదీపిక | 180.00 |
| 6. | యూనివర్సల్ మైండ్ | 130.00 |
| 7. | అమృతత్వ విద్య | 120.00 |
| 8. | నవయుగాన్ని నిర్మించే సావిత్రీ సాధన | 150.00 |
| 9. | ఆణిముత్యాలు (భగవద్గీత ముఖ్యాంశాలు) | 130.00 |
| 10. | ఆత్మకథ | 60.00 |
| 11. | విశిష్ట యోగసాధనలు | 60.00 |
| 12. | ప్రాకృతిక నియమాలు | 60.00 |
| 13. | గహనా కర్మణో గతిః | 50.00 |
| 14. | ఆధ్యాత్మిక విద్య లక్ష్యము | 30.00 |
| 15. | త్రిముఖీ గాయత్రీమాత ధ్యానవిధానము | 25.00 |
| 16. | శ్రీసూక్తము | 20.00 |
| 17. | 10 ఆసనాలు - సూర్య నమస్కారాలు | 10.00 |

స్వర్ణయుగము మాసపత్రిక సంవత్సర చందా 240.00

**ప్రతులకు :**

| | | |
|---|---|---|
| ✧ పి. సీతారాముడు | భీమవరం | 90106 47325 |
| ✧ శ్రీమతి బి. అనూరాధ | రేపల్లె | 90309 80315 |
| ✧ శ్రీమతి కె. సౌజన్య | విశాఖపట్నం | 98858 74477 |
| ✧ శ్రీమతి ఏ.వి. మీనాబాయి | హైదరాబాద్ | 98664 81980 |

# గహనా కర్మణో గతిః

మానవుడిని మాధవుడిగా తీర్చిదిద్దే

దైవీ ప్రణాళిక "కర్మ సిద్ధాంతము"



పండిత శ్రీరామశర్మ ఆచార్య

## గతాని కర్మణో గతిః

ఎడిటర్ : గురు సీతారామ్

శ్రీ నందన నామ సంవత్సరం
ఫాల్గుణ పూర్ణిమ, బుధవారం.
26.3.13.

వెల : రూ. 50.00

ఆంధ్రా బ్యాంక్ ఆన్‌లైన్ ఎకౌంట్ నెం.
00461 00110 20050
IFSC Code : ANDB 0000046

ప్రతులకు :
పి. సీతారాముడు,
8-2-6/9-1, ప్రశాంతి వీధి,
నర్సయ్య అగ్రహారం,
భీమవరం - 534 201, ప.గో. జిల్లా.
ఫోన్ నెం. : 90106 47325
78421 33860

డి.టి.పి. :
ఇంద్రా, భీమవరం

పబ్లిషర్స్ :
విశ్వకర్మ పబ్లికేషన్స్, భీమవరం

ప్రింటర్స్ :
అఖండ గురుసత్తా ప్రింటర్స్, భీమవరం



ఓం సాయి వేంకటేశ శ్రీరాం ఓం




ఈ దిగువ పరిజనుల భాగస్వామ్యముతో
ఈ పుస్తకము పునర్ముద్రించబడినది

| | |
|---|---|
| శ్రీమతి బి. అనూరాధ | రేపల్లె |
| శ్రీమతి కె. సౌజన్య | విశాఖపట్నం |
| శ్రీమతి ఎల్. రాజ్యలక్ష్మి | ఒంగోలు |
| శ్రీ డి. చంద్రారావు | ముంబాయి |
| శ్రీ వి. శ్రీనివాసరాజు | హైదరాబాద్ |
| శ్రీ టి.వి.ఎస్. నాగేశ్వరరావు | యలమంచిలి |
| శ్రీమతి జి. జయప్రద | హైదరాబాద్ |
| శ్రీమతి ఎమ్. సరళాకుమారి | విశాఖపట్నం |
| శ్రీ కె. శివరామయ్య | హైదరాబాద్ |
| శ్రీమతి కె. భానుమతి | హైదరాబాద్ |
| డా॥ ఎస్. హైందవి | పుణె |

పై పరిజనులు అందరికి హృదయపూర్వక కృతజ్ఞతలు

గురు సీతారామ్

# విషయ సూచిక


| | |
|---|---|
| 1. చిత్రగుప్తుని పరిచయము | 8 |
| 2. ఆకస్మిక సుఖ దుఃఖములకు కారణము | 24 |
| మూడు రకాల దుఃఖములు, వాటి కారణములు | 29 |
| దైవిక (మానసిక) దుఃఖములు | 33 |
| దైహిక (శారీరిక) దుఃఖములు | 35 |
| భౌతిక (సామూహిక) దుఃఖములు | 37 |
| 3. మూడు రకాలైన కర్మలు | 41 |
| సంచిత కర్మలు | 42 |
| ప్రారబ్ధ కర్మలు | 44 |
| ఆగామి కర్మలు | 50 |
| 4. మన ప్రపంచ నిర్మాతలము మనమే | 56 |
| ఈ ప్రపంచము ఒక దర్పణము మాత్రమే! | 62 |
| దృష్టికోణము మారినచో ఈ ప్రపంచము మారును | 67 |
| సమాజమునకు మీ ప్రేమను పంచండి | 71 |
| కొన్ని దుఃఖములకు కారణను భగవంతుని కృపయే | 80 |




# గహనా కర్మణో గతిః

(కర్మ మార్గము చాలా లోతైనది)

హిందీ మూలము :

వేదమూర్తి, తపోనిష్ఠ, యుగద్రష్ట

**పండిత శ్రీరామశర్మ ఆచార్య**

తెలుగు అనువాదము :

జి. లక్ష్మి (హిందీ టీచర్)

గుంటూరు జిల్లా

---

- కష్టముల స్వరూపము అప్రియమైనది. తాత్కాలికముగా వాటి అనుభవము చేదుగా ఉండును.
- -- కానీ చివరకు అవి జీవికి శుభకరమైనవి మరియు ఆనందదాయకమైనవని ఋజువగును.
- -- వాని వలన దుర్గుణములు నిష్క్రమించుటకు, సద్గుణముల అభివృద్ధికి అసాధారణ సహాయము లభించును.
- ఆత్మిక ప్రగతిలో విఘ్నము కలుగకుండుట కొరకే ఆనంద స్వరూపమైన ఆత్మకు కష్టములు ఏర్పాటు చేయబడినవి.

# ముందు మాట



కర్మమార్గము నిస్సందేహంగా చాలా లోతైనది.

ధర్మాత్ములకు దుఃఖము,
పాపులకు సుఖము,
సోమరులకు విజయము,
కష్టపడేవారికి అపజయము.
వివేకవంతులకు ఆపద,
మూర్ఖులకు సంపద,
అహంకారులకు గౌరవము,
నిజాయితీపరులకు తిరస్కారము లభించుట ఈ ప్రపంచంలో అనేక ఉదాహరణలుగా చూస్తున్నాము.

కొంత మంది పుట్టుకతోనే వైభవాన్ని పొందుతూవుంటే, ఇంకొంత మంది జీవితాంతం దుఃఖాన్నే పొందుతున్నారు.

ఈ విధంగా సుఖము మరియు విజయము పొందడానికి కావలసిన నియమాలు పూర్తిగా అవగాహన కావడం లేదు.



❀ పై విషయాలను గమనిస్తే అదృష్టము, భగవదేచ్ఛ, కర్మ మార్గము మొదలైన వాటి గురించి అనేక రకాల ప్రశ్నలు, సందేహాలు కలుగుతూ ఉంటాయి.

మన ప్రశ్నలు, సందేహాలకు ప్రాచీన పుస్తకాలలో లభించే సమాధానాలతో ఈనాటి తర్కపూరితమైన యుగంలో సంతృప్తి చెందలేము.

❀ అందుచేత ఈనాటి ఆధునిక ప్రజలు పాశ్చాత్య సిద్ధాంతాలు వైపు మొగ్గు చూపుతున్నారు.

-- దానితో భగవంతుడు మరియు ధర్మము మోసమనియు.

-- మనిషి పంచతత్వాలతో తయారుచేయబడును.
అందుచేత ఆత్మ యొక్క అస్తిత్వమును నమ్మజాలమనియు,

-- కర్మఫలితాన్ని అందించే శక్తి ప్రభుత్వానికి తప్ప మరి దేనికీ లేదు అని.

-- ఈశ్వరుడు, అదృష్టము అనేవి వాస్తవము కాదు మొదలైన నాస్తికత్వపు ఆలోచనలు ఈనాడు స్థిరపడుచున్నవి.

మనము పొందే ఫలితాలు అన్నిటికి మనం చేసే కర్మయే కారణమని మన శాస్త్రాలలో చెప్పబడినది.

ఈ పుస్తకములో వైజ్ఞానిక మరియు ఆధునిక దృష్టిని అనుసరించి ఈ కర్మ యొక్క లోతైన మార్గము వివరింపబడినది.

కర్మ ఫలసంబంధమైన జిజ్ఞాసువులను ఈ పుస్తకము తప్పక సమాధాన పరచకలదని మా అభిప్రాయము.

-- పండిత శ్రీరామశర్మ ఆచార్య

# చిత్రగుప్తుని పరిచయము

కర్మసిద్ధాంతములో చిత్రగుప్తుడు, స్వర్గ నరకముల యొక్క ప్రస్తావన తరచుగా వస్తూవుంటుంది.

నయన్తి నరకం నూనం ఆత్మనో మానవాన్ తతః ।
దివం లోకం చతేతుష్టా ఇత్యూచుర్మంత్ర వేదినః ॥ - పంచాధ్యాయి

అసంతృప్తితో చనిపోయిన ఆత్మ నరకమునకు కొనిపోబడును మరియు సంతృప్తి చెందిన ఆత్మకు దివ్యలోకము ప్రసాదించబడునని పై శ్లోకములో వివరింపబడింది. స్వర్గ నరకములు ఏ విధంగా లభిస్తాయి అనే విషయాన్ని ఈ శ్లోకం తెలియజేస్తోంది.

గరుడ పురాణములో దీనికి ఒక అలంకారికమైన వివరణ ఇవ్వబడినది.

- యమలోకములో 'చిత్రగుప్త' అనే పేరుగల దేవత ప్రతి జీవి యొక్క మంచి, చెడు కర్మల వివరణ వ్రాస్తూవుంటుంది అని దానిలో చెప్పబడినది.
- -- ప్రాణి మరణించిన తరువాత యమలోకమునకు తీసుకొనిపోబడి, అక్కడ వ్రాయబడిన దాని ఆధారంగా శుభకర్మలకు స్వర్గము మరియు దుష్కర్మలకు నరకము ఇవ్వబడును.

సాధారణ దృష్టితో చూచినచో చిత్రగుప్తుడు ఒక కల్పన అని మనం భావిస్తాం.



*దానికి కారణం ఏమిటంటే,*

భూమి మీద 800 కోట్ల మనుష్యులు ఉన్నారు. అదే విధంగా 84 లక్షల యోనుల నుండి జన్మించిన ప్రాణులు మనుష్యజాతి కంటే అనేక రెట్లు అధికంగా ఉంటాయి. వీటి సంఖ్యని లెక్కించే అంత సామర్థ్యం ఈనాటి మన సంఖ్యాశాస్త్రానికి లేదు.

ఇంత అసంఖ్యాకమైన ప్రాణుల ద్వారా ప్రతిక్షణం చేయబడే పనులు పగలు, రాత్రి విశ్రాంతి లేకుండా, కల్పకల్పాంతముల వరకు వ్రాయడం అనేది ఒక దేవతకు సాధ్యమయ్యేది కాదు.

ఈ విధంగా చిత్రగుప్తుడు చేసే పని అసంభవం అనిపించి, ఇదంతా కల్పన అనుకొంటే, చిత్రగుప్తుడు యొక్క అస్తిత్వమే అనుమానాస్పదం అవుతుంది.

ఆధునిక పరిశోధనలు పైన చెప్పబడిన విషయాలకు సంబంధించిన ఒక గొప్ప నిరూపణను వెలికితీశాయి.

- గ్రామ్‌ఫోన్ రికార్డులలో రేఖలు రూపంలో పాటలు ఏ విధంగా నింపబడి ఉంటాయో, అదే విధంగా చెడు లేక మంచి పనులు చైతన్యవంతులైన ప్రాణుల ద్వారా జరుగుతాయి.
- -- ఆ పనులు వారి యొక్క మానసిక పరిస్థితిని బట్టి ఉంటాయి.

సంగీత శిక్షణాలయంలో నాట్యము, గానములతో పాటు వివిధ రకాలైన వాయిద్యాలు మ్రోగుతూవుంటాయి.

కానీ ఈ రకరకాల ధ్వనులు ఏకీకరణ చెంది, ఒకే రికార్డులో కొద్ది చోటులోనే రేఖలుగా ముద్రింపబడి, ఆ రికార్డు తయారవుతుంది.

గ్రామ్‌ఫోన్ యంత్రం మీద ఈ రికార్డును త్రిప్పినప్పుడు, సూది యొక్క రాపిడి రేఖల మీద కలిగి, మరల వాటంతట అవే ఆ రికార్డ్ చేయబడిన ధ్వనులు బయటకు వినబడతాయి.

- సరిగ్గా అదే విధంగా మంచి, చెడు ఏ పనులైతే చేయబడినవో, వాటి సూక్ష్మరేఖలు అంతఃపటలముపై ముద్రించబడి, మనస్సు యొక్క లోపలి పొరల లోనికి చేరుకుంటాయి.
- రికార్డు మీద సూది యొక్క స్పర్శ కలిగిన వెంటనే పాట బయటకు వినబడుతుంది.

-- అదే విధంగా మనస్సులో గుప్తంగా దాగిఉన్న రేఖలు అనుకూల సమయంలో బయటకు వెలువడతాయి.

భారతీయ పండితులు ఈ కర్మ రేఖలు గురించి పురాతన కాలం నుండే పరిజ్ఞానాన్ని కలిగివున్నారు.


- 'కొన్ని లక్షల ప్రయత్నాలు చేసినప్పటికీ కర్మరేఖలు చెరిగిపోవు' అను అనేక సూక్తులు మన సాహిత్య గ్రంథాలలో ఉన్నవి.

-- అందుచేత కర్మఫలము అందించకుండా కర్మరేఖలు తొలగవు అనేది మనకు స్పష్టంగా అర్థమవుతోంది.

తలలో నుదుటి భాగంలో కొన్ని రేఖలు బ్రహ్మ చేత లిఖింపబడునని, ఆ రేఖలను పోగొట్టువారు లేరని చెబుతారు.

డాక్టరు వీబెన్స్ తలలో ఉన్న గ్రేమాటర్ (గోధుమరంగు క్రొవ్వు పదార్థం) ను సూక్ష్మదర్శినుల సహాయంతో పరిశీలించినపుడు అక్కడ ఒక్కొక్క పరమాణువులో లెక్కలేనన్ని రేఖలు కనిపించాయి.





ఈ రేఖలు ఏ విధంగా తయారగునో, దానికి గల శారీరికమైన ప్రత్యక్ష కారణం ఆయనకు దొరకలేదు.

- సోమరిగా ఉండే ఆలోచనా శూన్యమైన ప్రాణులలో ఈ రేఖలు చాలా తక్కువగా తయారవుతాయి.

-- కానీ కర్మనిష్ఠగల ఆలోచనా పరులలో వీటి సంఖ్య చాలా ఎక్కువగా ఉంటాయి అని ఆయన అనేక మంది మస్తిష్కముల యొక్క పరమాణువులను గమనించి నిర్ధారించారు.

అందువలన మన యొక్క శారీరక, మానసిక కార్యములు ఈ రేఖల రూపంలో సంక్షిప్తంగా, సూక్ష్మంగా లిఖించబడునని ఋజువు చేయబడినది.

- చెడు మంచి కర్మలు ఆధారంగా ఏర్పడే గ్రేమాటర్ యొక్క పరమాణువుల మీద ఉండే ఈ ముద్రలు (అంతఃపొరలలోని సంస్కారములని చెప్పబడును) పౌరాణిక చిత్రగుప్తుని యొక్క వాస్తవికతను ధృవీకరిస్తున్నాయి.
- "చిత్రగుప్త" అను శబ్దము యొక్క అర్థము నుండి కూడా ఈ విధమైన ధ్వని వెలువడుచున్నది.

-- గుప్త చిత్రము, గుప్తమైన మనస్సు, అంతః చైతన్యము, సూక్ష్మమైన మనస్సు, లోపలనున్న బుద్ధి, లోపలనున్న చిత్రము.

-- ఈ శబ్దాల యొక్క భావార్థమును "చిత్రగుప్త" శబ్దము ప్రకటించునట్లుగా కనబడుచున్నది.

"చిత్ర" అనే శబ్దాన్ని వేగంగా వ్రాసిన యెడల "చిత్తము" (అలవాట్లు లేక సంస్కారములు) అవుతుంది.

- బహుశా పూర్వకాలంలో 'చిత్ర' మరియు 'చిత్తము' అనే రెండు శబ్దాలకు ఒకే అర్థము బోధింపబడి ఉండవచ్చును.

- కర్మరేఖలు ఒక విధముగా గుప్త చిత్రములే. ఈ రేఖలలో గుప్తరూపములో, సూక్ష్మరూపములో పెద్దపెద్ద సంఘటనల చిత్రములు ముద్రింపబడి ఉండును.

-- ఈ క్రియా ప్రణాళికను 'చిత్ర గుప్తము' అని అంగీకరించినచో ప్రాచీన పరిశోధనతో సమన్వయమగును.

- ఈ చిత్రగుప్తుడు నిస్సందేహంగా ప్రతి ప్రాణి యొక్క ప్రతి పనిని ప్రతి క్షణం విశ్రాంతి లేకుండా తన చిట్టాలో లిఖించును.

-- చిత్రగుప్త అనునది ప్రతివారికి వేరువేరుగా ఉన్నది. అందుచేత లిఖించుట అనే ఈ మహత్తర కార్యం జరుగును అనుటలో సందేహము లేదు.

స్థూలశరీరం యొక్క పనులు సరియైన క్రమంలో సూక్ష్మ శరీరంలో ముద్రింపబడినవి అనుటలో ఆశ్చర్యము ఏమీ లేదు. దివ్య శక్తులు వ్యాపకతను పొంది ఉండునని పాఠకులకు తెలిసినదే.

ప్రాణశక్తి ఒక్కటే. దాని యొక్క అంశను బట్టి వ్యష్టి మరియు సమిష్టి అనే భేదము వస్తున్నది.



ఆకాశము ఒకటే. కానీ ఘటములోని ఆకాశము, మఠము పై నుండు ఆకాశము అని చెప్పుటలో మాత్రము భేదమున్నది.

ఇంద్రుడు. వరుణుడు, అగ్ని, శివుడు, యముడు మొదలగు దేవతల సూక్ష్మతత్త్వము వ్యాపకతను కలిగివుంటుంది.

తోటలోని గాలి, మురికి కాలువల మీది గాలి వాటి యొక్క స్థాన భేదము వలన అనేక పేర్లను పొందినప్పటికీ, మూలమైన. విశ్వవ్యాపకమైన గాలితత్త్వము ఒక్కటే.

- అదే విధంగా వేరు వేరు శరీరాలలో ఉండి, వేరు వేరు పనులు చేయు చిత్రగుప్తుడు అను దేవత కూడా ఒకే తత్త్వము.

- వాస్తవానికి మన యొక్క లోపలి మనస్సే నిరంతరము "చిత్ర గుప్త దేవత" యొక్క పని చేస్తూవుంటుంది.

-- ఏ కొంచెమైనా మంచి లేక చెడు పనులు మనం చేసిన యెడల, దాని యొక్క సూక్ష్మ చిత్రములు గీయబడి మన లోపల ప్రోగు చేయబడును.

సినిమా తెర మీద మనిషి యొక్క పొడవు వెడల్పులతో సమానమైన బొమ్మలు చూపించబడును. కాని వాటి ఫిల్ము కేవలము ఒక అంగుళము వెడల్పు మాత్రమే ఉండును.

- అదే విధంగా మన పాప-పుణ్యముల యొక్క రేఖలు మనస్సులో గుప్తంగా. అదృశ్యరూపంలో మేల్కొని ఉంటాయి.

షార్ట్‌హ్యాండ్ వ్రాయువారు పెద్ద మాటకు చిన్నదైన గీతలు. గుర్తులలో కాగితముపై వ్రాస్తారు.

❀ కర్మరేఖలు కూడా ఈ విధమైన దైవీ షార్టు హ్యాండుగా మనం భావించవచ్చును.

మనస్సు రెండు భాగములుగా ఉంటుంది.
ఒకటి బహిర్ముఖము, రెండవది అంతర్ముఖము.

బహిర్ముఖమైన మనస్సు అమాయకమైనది. కాని అది మొండి పట్టుదల ఉండే బాలకుని వంటిది. అది శ్రద్ధ మరియు విశ్వాసము యొక్క ఆధారము మీద పనిచేయును.

① ఈ బాహ్యమైన మనస్సు పాపకర్మల రేఖలు తన మీద ముద్రించుకోనని, పుణ్యకర్మలను మాత్రమే ముద్రించుకొందునని,

-- దీని వలన పాపఫలము పొందకుండా పుణ్యఫలమును మాత్రమే పొందగలనని ఆలోచిస్తుంది.

② కాని అంతర్ముఖమైన మనస్సు ఈ విధంగా కాక సత్యనిష్ఠ కలిగిన జడ్జివలె తీర్పునిచ్చును.

-- ఎటువంటి లాభము, ఆశ, భయము, స్వార్థము దానిని ప్రభావితం చేయలేదు.

మనిషి లోపల ఒక దైవశక్తి,
ఒక సైతానుశక్తి ఉంటుందని చెబుతారు.

బహిర్ముఖ మనస్సు మోసము చేస్తుంది.

కాని అంతర్ముఖమైన మనస్సు సత్యరూపి అయిన ఆత్మ యొక్క తేజము. అది కపటమైన ఆచరణ చేయదు. నిష్పక్షంగా వ్యవహరించటం దాని స్వభావం.



అందువలననే భగవంతుడు ఈ మహత్తరమైన కార్యాన్ని దానికి అప్పగించాడు.

శ్రీ ఈ "అంతర్ముఖ మనస్సు"నే "చిత్రగుప్త దేవత" అని చెప్పెదరు.

ఒకవేళ అది కూడా పక్షపాత నిర్ణయాలు చేసిన యెడల న్యాయాధీశుని పదవిని ఎట్లు పొందుతుంది?

శ్రీ మనలోని ఈ గుప్త మనస్సు రహస్య గూఢచారివలె ప్రతి క్షణం వెంట ఉండి, ఏఏ మంచి, చెడు పనులు మనం చేస్తామో, వాటిని యథాతథంగా రహస్య డైరీలో పొందుపరుస్తుంది.

మన బాహ్య ప్రపంచములో నేరస్తులను శిక్షించే పని రెండు శాఖల ద్వారా జరుగుతుంది.

అవి. ఒకటి పోలీసు వ్యవస్థ, రెండవది కోర్టులు.

పోలీసులు నేరస్తుని పట్టుకొని, సాక్ష్యాధారాలను సమీకరించుకుని కోర్టు ముందు హాజరు పరుస్తారు. జడ్జి ఆ అపరాధము, అపరాధి యొక్క స్థితి గురించి చాలా కోణాలలో ఆలోచించిన తరవాత సరియైన తీర్పును ఇచ్చును.

❀ చాలా సందర్భాలలో ఒకే నేరము చేసిన అపరాధులకు వేరు వేరు శిక్షలను విధిస్తారు.

ముగ్గురు హత్య చేసిన వారిని పట్టుకొనగా.
అందులో ఒకడిని పూర్తిగా వదలివేసెను.
రెండవ వాడికి 5 సంవత్సరముల శిక్ష.
మూడవ వాడికి ఉరిశిక్ష విధింపబడినది.

ఎవడినైతే వదలి వేసెనో, అతడు ఇండ్లుకట్టే కూలివాడు. ఇంటి పైకప్పు మీద పనిచేస్తూవుండగా, అకస్మాత్తుగా రాయిజారి క్రింద రోడ్డు మీద వెళ్ళే వ్యక్తికి తగలగా, అతడు తలపగిలి మరణించాడు.

జడ్జిగారు ఆలోచించగా ఇక్కడ హత్య జరిగినది. కాని కూలి వాడు నిర్దోషి. అతడు తెలిసి తెలిసి చెడు తలంపుతో రాయి విసరలేదు. అందుచేత వాడిని వదలివేసెను.

రెండవ అపరాధి ఒక రైతు. దొంగతనంగా పంటకోయుచున్న వానిని లాఠీతో కొట్టగా అతడు మరణించెను.

దొంగతనం జరిగినపుడు కోపం రావడం స్వాభావికం. కానీ సాధారణమైన తప్పుకు మరణించునట్లు కొట్టడము రైతు చేసిన తప్పు. జడ్జిగారు ఆలోచించి అతనికి 5 సంవత్సరాల శిక్ష విధించెను.

మూడవ అపరాధి ప్రసిద్ధి చెందిన దోపిడి దొంగ. అతడు ఒక ధనవంతుని ఇంటి లోనికి రాత్రివేళ ప్రవేశించి అతనిని హత్యచేసి ధనాన్ని అపహరించాడు.

ఇతని అపరాధము తీవ్రమైనది కనుక జడ్జిగారు ఇతనికి ఉరిశిక్ష విధించెను.

ముగ్గురు అపరాధులు హత్య చేసిరి.
వారి నేరము యొక్క బాహ్య రూపము సమానము.

❀ కాని న్యాయాధికారి బాహ్య స్వరూపాన్ని అనుసరించి వారిని శిక్షించక, లోపలి ప్రవృత్తులను అనుసరించి వారికి శిక్షలు విధించి తీర్పునిచ్చెను.



❀ అంతఃప్రపంచములో గుప్త చిత్రము లేదా చిత్రగుప్తుడు, పోలీసు మరియు కోర్టు, ఈ రెండు విభాగాల పని తను ఒక్కడే స్వయంగా చేయును.

ఒకవేళ పోలీసు అబద్ధపు సాక్ష్యము ఇచ్చినచో,
కోర్టు తీర్పు అనుచితంగా ఉంటుంది.

❀ కానీ అంతః ప్రపంచంలో ఇటువంటి గడబిడలు సంభవింపవు.

-- అంతఃకరణ ఈ కర్మ ఏ ఆలోచనతో, ఏ కోరికతో, ఏ పరిస్థితిలో, ఎందుకు చేసెను అని ఆలోచిస్తుంది.

-- అక్కడ బాహ్య మనస్సు సాక్ష్యం ఇవ్వవలసిన అవసరం లేదు.

-- గుప్తమనస్సుకు దానికి సంబంధించిన వివరాలు స్వయముగా తెలియును.

శ్రీ మనసు ఏ కోరికతో, ఏ భావనతో పనులు చేస్తామో,
అదే కోరిక లేక భావనతోనే పాపపుణ్యములు కొలవబడును.

బాహ్య ప్రపంచములో భౌతిక వస్తువులను (వాటి యొక్క సంఖ్యను బట్టి) కొలుచుట జరుగును.

ఉదాహరణకు ఒక బీదవాడు రెండు పైసలు దానము చేస్తే, ధనవంతుడు 10 వేల రూపాయలు దానము చేయును.

బాహ్య ప్రపంచంలో పాపపుణ్యముల కొలత రూపాయల లెక్కను అనుసరించి ఉండును. ధనవంతుడిని గౌరవించి, 2 పైసలు దానము చేసేవానిని ఎవరూ కన్నెత్తి చూడరు.

శ్రీ అంతఃప్రపంచంలో ఈ కొలమానములు చెల్లవు.

మన దేశంలో ధాన్యపు గింజలు అంగవస్త్రంలో ఉంచుకొని గ్రామంలోని షావుకారు దుకాణానికి వెళితే, వానికి బదులుగా బెల్లము ఇవ్వవచ్చును. కాని అదే ధాన్యము ఇంగ్లండు యొక్క రాజధాని లండన్‌లో వెళ్ళి ఏ దుకాణాదారునకు ఇచ్చినా అతనికి ఆ పట్టణములో ధాన్యానికి బదులు ఏ వస్తువూ లభించదు. "ఇక్కడ పౌండ్లు, షిల్లింగ్‌లు, పెన్నీల నాణెములు చెల్లును" అని వారు చెబుతారు.

అదేవిధముగా బాహ్యప్రపంచము నందలి రూపాయల లెక్క వలన దానములు, తీర్థయాత్రలు మొదలగు భౌతిక కార్యక్రమాల నుండి కీర్తిని కొనుగోలు చేయుపచ్చును.

- కాని చిత్రగుప్తుని దేశములో ఈ నాణెములు చెల్లవు.
- అక్కడ కోరిక, భావనలు అనెడి కొలమానముల ద్వారా పాప పుణ్యముల యొక్క జమ - ఖర్చు చూడబడును.

శ్రీకృష్ణ భగవానుడు అర్జునుని ప్రోత్సహించి లక్షల మంది మనుష్యులను మహాభారతయుద్ధములో చంపించెను. శవాలు భూమి మీద దొర్లెనవి. రక్తపు నదులు ప్రవహించినవి.

అయినప్పటికి అర్జునునికి పాపము అంట లేదు.

ఎందుచేత అంటే,

ఎముకలు, మాంసముతో తయారైన ఎన్నో బొమ్మలు విరిగి పోయాయి. దాని గురించి చిత్రగుప్తుని సభలో ఉంచబడలేదు.

ఏ రాజైనా తన ధాన్యాగారం నుండి ఎన్ని బియ్యపు గింజలు రాలిపోయినవో వాటి లెక్క చెప్పగలడా?



ఐదు తత్త్వాలతో తయారయి నాశనమయ్యే వస్తువులు గురించి ఆత్మలను ఎవరూ అడుగరు.

అర్జునుని యొక్క ఉద్దేశ్యము పవిత్రమైనది. అతడు పాపము ను నశింపజేసి ధర్మస్థాపన చేయవలెనని కోరుకొనెను.

- కేవలము అతని యొక్క ఈ కోరిక రహస్యఖాతాలో ముద్రింప బడెను. చనిపోయిన మనుష్యుల లెక్క వ్రాయబడలేదు.
- ప్రపంచములో కోటీశ్వరునికి ఎక్కువ ప్రతిష్ఠ ఉండును. కాని అతని మనస్సులో లోభము ఉన్న యెడల, చిత్రగుప్తుని సభలో అతడు భిక్షగాని వలె లెక్కింపబడును.
- ఒక భిక్షగాని మనసు ఉన్నతమైనది అయినచో, అతడు వేల మంది చక్రవర్తులకు చక్రవర్తిగా లెక్కింపబడును.
- ఈ విధంగా మనిషి ఏ పని చేసినా, అది ఏ విధమైన కోరికను అనుసరించి చేయుచున్నాడో, ఆ కోరిక యొక్క మంచి, చెడులను అనుసరించి అతడు లెక్కించబడును.
- మంచి భావనతో ఉరిశిక్షను అమలుపరుచు తలారి కూడా పుణ్యాత్ముడిగా లెక్కింపబడును.
- తిలకధారియైన పండితుడు మనస్సులో దుష్టభావములను కలిగివుంటే, అతడు పాపిగా లెక్కింపబడును.

బాహ్యాడంబరములకు విలువ ఉండదు.
అంతరంగములోని భావనలే విలువైనవి.

ఏదైనా మంచి పని, బాహ్యంగా ఒకవేళ చెడుగా కనిపించినా,

అది పట్టించుకోబడదు. ఏ కోరిక లేదా భావనతో ప్రేరేపింపబడి ఆ పని చేయబడునో, అది మాత్రమే నిక్షిప్తం చేయబడుతుంది.

❀ పాప - పుణ్యముల వ్రేళ్ళు బయటకు కనిపించు కార్యాలలో ఉండవు. ఆ కార్యాల యొక్క కోరిక, భావనల యందు మాత్రమే ఉంటాయి.

❀ మన ప్రాణాలతో కలిసిపోయి ఉండే చిత్రగుప్తుడు, నిష్పక్షపాతంగా మంచి చెడుకర్మల యొక్క పట్టీ అంతఃచైతన్యం యొక్క పరమాణువులపై వ్రాయును.

-- ఆ అదృశ్యలిపిని వాడుక భాషలో "కర్మరేఖలు" అని అంటారు.

❀ ఈ పాపపుణ్యముల నిర్ణయము పని యొక్క బాహ్యరూపము ననుసరించికాక కర్త యొక్క కోరిక, బావనలను అనుసరించి ఉండుటయే కాక,

-- ఆ కోరిక యొక్క తీవ్రతను బట్టి కూడా అవి విభిన్న స్థాయిలుగా లెక్కించబడతాయి.

ఉదాహరణకు ఒక వ్యక్తి ఉదాసీన మనస్సుతో రోగికి సేవ చేసెను. ఇంకొక వ్యక్తి మరొక రోగికి దయ, సానుభూతి, ఉదారత్వము మరియు ప్రేమ పూర్వకముగా సేవ చేసెను.

❀ బాహ్యంగా చూస్తే ఇద్దరి పనులు ఒకే విధమైన మంచి పనులు.

-- కాని ఆ పుణ్యము యొక్క ఫలితములో బావన యొక్క ఉదాసీనత మరియు ప్రేమను అనుసరించి తక్కువ ఎక్కువలు ఉండును.



ఇదే విధంగా ఒక ఆకలిగొన్న వ్యక్తి నిస్సహాయుడై దొంగతనం చేయును. మరొక వ్యక్తి మద్యపానం కొరకు దొంగతనం చేసినచో. నిస్సందేహంగా ఇద్దరి యొక్క పాపములో ఎక్కువ తక్కువలుండును

❀ దొంగతనము ఇద్దరూ చేసినప్పటికీ,
దుష్ట స్వభావంలో ఎక్కువ, తక్కువ కారణము వలన పాపము కూడా అదే అనుపాతములో ఉండును.

***దీనికి సంబంధించి మరియొక విశేషమైన విషయమేమంటే,***

ప్రతి వ్యక్తి కొరకు వేర్వేరు చట్టవ్యవస్థ ఉన్నది.

లంచము విషయంలో ఒక నౌకరు, ఒక క్లర్కు, ఒక మేజిస్ట్రేట్ అనే ముగ్గురు వ్యక్తులను పట్టుకొనిన యెడల, వీరు ముగ్గురకు వేర్వేరు విధములైన శిక్ష లభించును.

బహుశ నౌకరును మాటలతో మందలించి వదలి వేస్తారు.
కాని మేజిస్ట్రేట్‌ను డిస్మిస్ చేస్తారు.
ఎందుకనగా, అతడు బాధ్యత కలిగిన ఉద్యోగి.

ఒక అనాగరికుడైన వేటగాడు వేటాడి తనను పోషించుకొనును. అతడు అపరాధి యగును.

❀ కాని అహింసను ఉపదేశించు ఒక పండితుడు ఒకవేళ దొంగతనంగా మాంసపు దుకాణమునకు వెళ్లినట్లయిన,
పండితునకు భిల్లుని కంటే అనేక రెట్లు పాపము చుట్టుకొనును.

దానికి కారణం ఏమిటంటే, జ్ఞాని ఏ విధంగా పురోగమిస్తాడో, అదే విధంగా అతని అంతః చైతన్యం కూడా స్వచ్ఛంగా తయారౌతుంది.

- మురికి బట్ట మీద కొంచెము ధూళిపడితే ఎటువంటి తేడా కనబడదు. కాని పాలవంటి స్వచ్ఛమైన బట్ట మీద చిన్న మరక పడినా, అది దూరంగా ఉన్నవారికి కూడా చాలా స్పష్టంగా కనిపిస్తూ, అసహ్యంగా ఉంటుంది.

చిన్న పిల్లవాడు బట్టల మీద మల విసర్జన చేసిన దానిని ఎవ్వరూ చెడ్డ యని చెప్పరు. ఆ పిల్లవాడు కొంచెం కూడా సిగ్గుపడడు.

కాని ఒకవేళ యుక్తవయస్కుడు ఆ విధంగా చేసిన యెడల అందరూ చెడుగా చూడటమేకాక అతడు కూడా చాలా సిగ్గు పడతాడు.

- చిన్న, పెద్ద ఇద్దరి యొక్క ఆచరణ ఒకే విధంగా ఉన్నప్పటికి వారి మానసిక ఉన్నతిని అనుసరించి చెడుగా లెక్కించుటలో ఎక్కువ తక్కువలు ఉండును.

జ్ఞానవృద్ధితో పాటు మంచి చెడులు అర్థము చేసుకొనే యోగ్యత పెరుగును. సత్యాసత్యముల, కర్తవ్యాకర్తవ్యముల యందు వివేకము పెరుగును. ఆత్మ యొక్క పిలుపు ధృడతరమగును.

- ఈ విధంగా ఆత్మోన్నతితో పాటు సదాచారము యొక్క బాధ్యత కూడా పెరుగుచుండును.

ఆదేశము నెరవేర్చని మామూలు నౌకరుకు రెండు రూపాయల జుర్మానా విధించెదరు. కాని సైన్యాధికారి ఆ విధముగా చేసిన యెడల కోర్టు మార్షల్ లా ప్రకారము తుపాకీ చేత కాల్చబడును.

- జ్ఞానవంతుడు, భావనాశీలి దుష్కర్మ చేసినచో, చిత్రగుప్తుడు అతనిని అధికముగా పాపము చేసిన వారి శ్రేణిలో చేర్చును.




గోదానము వలన ప్రజలు వైతరిణిని దాటెదరు. కానీ, రాజు వంటి వివేకవంతుడు కొంచెము తప్పుచేసినచో నరకమునకు చేరును.

అజ్ఞాని తప్పుచేసినచో ఎటువంటి ప్రభావము ఉండదు.
కాని కర్తవ్యము విడిచిన బ్రాహ్మణుడు శిక్షార్హుడగును.

రాజు అగుట అన్ని విధముల మంచిదే. కాని రాజు యొక్క బాధ్యతలు అన్నిటికంటే ఉత్తమమైనవి.

- కనుక సదాచారముపట్ల ధృడముగా ఉండుట జ్ఞానవంతుల కఠినమైన బాధ్యత.
- లేనియెడల ఏడంతస్తుల భవనం పైకప్పు నుంచి క్రిందకి జారెడు వానికి ఎటువంటి కష్టము కలుగునో, జ్ఞానవంతులకు కూడా అదే దుఃఖము కలుగును.



# ఆకస్మిక సుఖ దుఃఖములకు కారణము

దేవికం దైహికం చాపి భౌతికంచ తథైవ హి।
ఆయాతి స్వయ మాహూతో దుఃఖానామేష సంచయః ॥ – పంచాధ్యాయి

దైవిక, శారీరిక, భౌతిక దుఃఖముల సమూహాము (మన చేతనే) స్వయముగా పిలువబడి వచ్చును.

అనేక సార్లు ప్రకృతి నియమాలకు పూర్తిగా వ్యతిరేకం అనిపించే విషయాలు సంభవిస్తాయి.

- ఒక మనిషి ఉత్తమ జీవితం గడుపుతున్నప్పటికీ అకస్మాత్తుగా భగవంతుడు ఏదో ఘోర దుష్కర్మకు దండన విధించునట్లుగా అతనికి ఆపదలు వస్తాయి.
- -- మరొకడు చెడు పనులు చేసినప్పటికీ అతనికి అన్ని రకాలైన సుఖ, సౌభాగ్యాలు ప్రాప్తిస్తాయి.
- పనిచేయని వానికి లాటరీలోనో, జూదమాడుటలోనో లేక ఎక్కడైనా దాచిన ధనమో లభిస్తుంది.
- -- కాని పరిశ్రమ చేసే బుద్ధిమంతుడైన మనిషి లేమిలో చిక్కుకుంటాడు.
- ఒక వ్యక్తి కొంచెము పరిశ్రమతోనే గొప్ప విజయాన్ని పొందుతాడు.
- -- ఇంకొక వ్యక్తి కఠిన ప్రయత్నము చేసి, సరియైన పద్ధతిని అనుసరించినప్పటికి, అపజయమే కలుగుతుంది.



ఇటువంటి పరిస్థితులలో "ప్రారబ్ధము", "అదృష్టము" మొదలైన శబ్దములు వాడుదురు.

ఇదే విధంగా అంటురోగాలు, జబ్బులు, అకాల మృత్యువు, అతివృష్టి, అనావృష్టి, పిడుగులు పడుట, భూకంపము, వరదలు మొదలగు దైవ సంబంధమైన కలతలు కూడా అదృష్టము, ప్రారబ్ధము అని చెప్పబడును.

అకస్మాత్తుగా జరుగు ప్రమాదములు, మానసిక ఆందోళనలు, వియోగములు మొదలగు తప్పించలేని బాధలు కూడా ఈ తరగతికి చెందినవే.

చేసిన ప్రయత్నానికి వ్యతిరేక ఫలితం పొందే ఆకస్మిక సంఘటనలు ఎంత తక్కువగా సంభవించినప్పటకి, అవి అప్పుడప్పుడు గ్యారంటీగా సంభవిస్తాయి అనే అపవాదము లేకపోలేదు.

అప్పుడప్పుడు ఉపేక్షింపలేని కఠిన సంఘటనలు జరుగును.

- ఇటువంటి సమయాలలో సాధారణ వ్యక్తులు భ్రమకు లోనై, జీవితానికి హాని కలిగించు అభిప్రాయాలకు లోనవుతారు.
- కొంతమంది భగవంతునిపై కోపించి, ఆయనను దోషిగా ఎంచుటయేకాక అధికంగా నిందింతురు.
- -- కొంతమంది నాస్తికులు అవుతారు.
- -- కొంతమంది భగవంతుని మనం ఇంతగా పూజించితిమి కాని ఆయన కొంచెం కూడా సహాయం చేయలేదు కనుక అటువంటి భగవంతుని పూజించుట వ్యర్థము అని భావిస్తారు.

-- కొంతమంది లాభం పొందాలి అనే కోరికతో, సాధువులను, దేవీ దేవతలను పూజింతురు. ఒకవేళ అనుకోకుండా వీటి మధ్యలో కొన్ని హానికరమైన సందర్భాలు వచ్చినచో పూజించే స్థానాన్ని నిందిస్తారు.

❖ ఇటువంటి అనుకోని సంఘటనలు జరిగే సమయాలలో ఒకవేళ ఇంటిలోనికి క్రొత్తవారు వచ్చుట, పశువునుకొనుట, బాలుడు జన్మించుట లేదా క్రొత్త కోడలు వచ్చుట జరిగిన యెడల ఆ సంఘటన దోషము క్రొత్తగా వచ్చిన ఆ ప్రాణికి ఆపాదించుట మనం చూస్తూవుంటాం.

అప్పుడప్పుడు ఇటువంటి దుఃఖకరమైన క్లేశములు, కలహములు, వినినంతనే అమిత దుఃఖము కలుగుటయే కాక చెడు ఆరోపణలకు కూడా అవి కారణం అవుతాయి.

మాకు తెలిసిన ఒక వ్యక్తి ఇంట్లో క్రొత్తకోడలు వచ్చిన రోజులలోనే ఆ ఇంటిలో యుక్త వయస్సుకు వచ్చిన యువకుడు చనిపోయాడు. ఈ మృత్యు దోషానికి కారణం నవ వధువు అని ఇంటిలోని వారందరూ "కోడలు చాలా దురదృష్టవంతురాలు. వస్తూనే ఒకరిని బలి ఇవ్వవలసి వచ్చినది" అన్నారు.

కొన్ని రోజుల వరకు నిర్దోషి అయిన ఆమె విషతుల్యమైన ఈ నిందని సహిస్తూ, చివరికి అవమానాలు భరించలేక కిరసనాయిలు పోసుకొని మరణించినది.

నిరపరాధులైన విధవాస్త్రీలను అభాగ్యులు, అదృష్టహీనులు, మంత్రగత్తెలు అనుట సాధారణమైన విషయమైనది.



శ్రీ అదృష్టమునకు సంబంధించి మనస్సులలో ఉన్న అనర్థమైన అభిప్రాయాలే దీనికి కారణం.

❖ అనేక మంది అదృష్టము అనే విషయంపై ఆధారపడి కర్తవ్యాన్ని కూడా వదలివేస్తారు.

జీవితంలో లాభనష్టములు అదృష్టాన్ని అనుసరించి జరుగుతాయి అని వారు నమ్ముతారు.

"ఇప్పుడు చేయు ప్రతి కర్మ ఫలితం వచ్చే జన్మలో పొందినప్పటికి ఈ జన్మ యొక్క జీవితము ప్రారబ్ధము యొక్క సంకెళ్ళలో చిక్కుకొనియుండును. వివేకంతో ఆలోచించి, ప్రయత్నాలు చేస్తున్నప్పటికి అదృష్టంలో ఏం వ్రాసి ఉంటే అట్లే జరుగును. బ్రహ్మగీచిన గీతను ఎవరు చెరుపగలరు? భగవంతుడు చేయవలెననుకున్నది జరిగియే తీరును. జరగబోవునది దృఢమైనది" అని వారు చెబుతూవుంటారు.

వాస్తవముగా ఆకస్మికమగు దుర్ఘటనలు, అనుకోని సంఘటనలు ఎదురైనప్పుడు, మానవుని యొక్క మనస్సు తీవ్రమైన బాధకు గురియగుటయే కర్తవ్యములను వదిలివేసి పై శబ్ద ప్రయోగము వాడుటకు కారణము.

శ్రీ ఎదురుగా ఏ దోషము లేనందున తీవ్రమైన కష్టము కలిగిన కారణంగా రోషము వచ్చును.

ఆ ఆవేశములో బుద్ధి చంచలమగును.

ఆ దోషము ఏ నిర్దోషిని అయినా బాధించిన ఎడల అది ఇంకా ఎక్కువ అనర్థానికి కారణం అవుతుంది.

-- కనుక అటువంటి బాధను శాంతపరచి ఏదో విధమైన సంతోష మును కలిగించెడి మార్గాన్ని అనుసరించవలెను.

కాని ప్రస్తుతము అనేకమంది వ్యక్తులు తాము ఆపద సమయాలలో మనస్సును సమాధాన పరచుటకు కర్తవ్యమును విస్మరించి ప్రవర్తించుట మనము చూస్తున్నాము. అదృష్టవాదం మీద ఆధారపడి కర్తవ్యాన్ని విస్మరిస్తే, అది వారి ఆపదలను మరింత విషమం చేస్తుంది.

ఒకవేళ ఆ వ్యక్తి పెద్దవారు లేక ముసలివారు అయినట్లైతే తన సమీపాన ఉన్న తక్కువ జ్ఞానముకల యువకులను కూడా ఈ భాగ్యవాదము అనెడు నిరాశలో పడవేయుదురు.

ఆకస్మిక సంఘటనల వాస్తవిక కారణం తెలియనిచో, ప్రజల మనస్సులలో ఎంతగా వ్యర్థమైన భావనలు పెరిగి, ఎంత లోతుగా అవి నాటుకొనునో, అవి అంతగా అనర్థాన్ని కలిగించి, జీవిత గమనాన్ని తలక్రిందులుగా, వికృతంగా, మూర్ఖంగా మార్చును.

మానవజాతికి "కర్మమార్గాన్ని అందుకొను విధము" చిరకాలము నుండి తెలుసును. వాటికి కారణాలు తెలుసుకొనుటకు చిర కాలము నుండి ప్రయత్నాలు జరుగుచున్నవి. వాటికి పరిష్కారము ఇప్పటి వరకు ఎందరో తత్త్వజ్ఞులు వెదకి నిర్ధారించిరి.

- పంచాధ్యాయిని వ్రాసిన వారు పై శ్లోకములో "దైవిక, దైహిక మరియు భౌతిక సంఘటనలు" అనబడే అకస్మాత్తుగా వచ్చు ఈ మూడు రకాలైన సుఖదుఃఖములు "సంచిత, ప్రారబ్ధ, ఆగామి" కర్మలపై ఆధారపడును అనియు, 'గహనా కర్మణోగతిః' అనియు వివరించిరి.



పాలు ఒక ప్రత్యేక సమయములో, ఒక విశేష ప్రక్రియ ద్వారా నెయ్యిగా తయారగును.

ఇదే విధంగా ఈ త్రివిధములైన కర్మలు కూడా మూడు మార్గముల యొక్క ఫలితాల నుండి ఉత్పన్నమగును.

**మూడు రకాల దుఃఖములు మరియు వాటి కారణములు**

- ఈ ఆకస్మిక సుఖదుఃఖములు ప్రతి వ్యక్తి జీవితములో వచ్చుచుండును.

-- వీని నుండి దేవముని, దేవ దానవులు ఎవరూ తప్పించుకోలేరు. భగవంతుడైన రాముడు కూడా ఈ కర్మ మార్గము నుండి తప్పించుకొనలేక పోయెను.

సూరదాస్ దీనిని గురించి ఈ విధముగా చెప్పెను.

కర్మాగతి టారే నాహి టరై
గురు వశిష్ఠ పండిత బడ్ జ్ఞాని
రచి పచి లగన్ ధరై ।
పితా మరణ్ ఔర్ హరన్ సియాకో వన్‌మే విపత్తి పరే ॥

వశిష్ఠుని వంటి గురువు ఉండి కూడ రాముడు కర్మ ఫలమును తప్పించుకొనలేక పోయెను. ఆయన కూడా తండ్రి మరణము, సీత అపహరణ మరియు అడవులలో ఆపదలను సహించుట జరిగెను.

- ఈ ఆపదలు ఎక్కడ నుండో అకస్మాత్తుగా మీద పడెను లేక భగవంతుడు కోపించుట వలన దుఃఖము అనెడి దండన విధింపబడెను అని అనుకొనుట ఉచితము కాదు.

ఄ అన్ని రకములైన దుఃఖములు స్వయముగా పిలుచుట వల్లనే వచ్చును అని "పంచాధ్యాయి" తన నిశ్చితాభిప్రాయము తెలియజేయుచున్నది.

రామాయణము దీనికి సంబంధించిన అభిప్రాయమును ఈ విధముగా వివరించుచున్నది.

కాహు నకోవు దుఃఖ సుఖకర్ దాతా ।
నిజ నిజ కర్మ భోగ్ సబ్ భ్రాతా ॥

ఏ ప్రాణి లేక ఏ పదార్థము ఎవరికి దుఃఖమును ఇచ్చుశక్తిని కలిగి ఉండదు. ప్రతివారు తమ కర్మలకు తామే ఫలితను అనుభవించు చుందురు.

ఆ కర్మాధీనముతో ఏడ్చుట, అరుచుట జరుగుచుండును.

- జీవుని వెనుక అతని కర్మలను అనుసరించి ఫలము తయారు చేయు ఒక కఠోర వ్యవస్థ ఏర్పాటు చేయబడియున్నది.

చేప తన తోకతో నీటిలో తన వెనకే గీతలు గీయుచు ఈదుచుండును.

పాము ఇసుకలో ప్రాకునపుడు గీతలు తయారగుచుండును.

- ఏ పని అయితే మనము చేస్తున్నామో, వాటి సంస్కారములు తయారగు చుండును.

-- చెడు పనుల యొక్క సంస్కారము స్వయముగా నాటిన ముళ్ళ పొదవలె తనకే దుఃఖ కారణముగా తయారగును.

ఇప్పుడు మనము త్రివిధములైన కర్మలు, వాటి మూడు



రకములైన స్వభావములు మరియు ఫలితములను చర్చించుట ఆరంభించెదము.

- సుఖమనునది మనిషి యొక్క స్వాభావికమైన స్థితి.

-- మంచికర్మ స్వాభావికమైనచో దాని వలన సుఖము ప్రాప్తించుట కూడా స్వాభావికమే అగును.

కష్టములో దుఃఖముండును. దుఃఖమనిన ప్రజలు భయపడుదురు. దానిని తప్పించుకొనవలెనని అనుకొందురు. అందువలన దుఃఖములను గురించి ఇచ్చట ఆలోచించుట ఉచితము.

ఆరోగ్యమును పెంచు శాస్త్రము (ఆయుర్వేదము) మరియు వైద్య శాస్త్రము (చికిత్సా శాస్త్రము) అను రెండు శాస్త్రములు కలవు. ఇదే విధంగా సుఖ దుఃఖములకు కూడా రెండు వేర్వేరు విజ్ఞానములు ఉన్నవి.

- ఆరోగ్యము వృద్ధి పొందుటకు పౌష్టిక పదార్థములు సేవించుట ఎట్లో, సుఖవృద్ధికి "ధర్మాచరణము" కూడా అవసరము.

దుఃఖనివృత్తి కొరకు, రోగనివారణ చేయుట కొరకు దానికి ఉపచారము మరియు చికిత్స తెలుసుకొనుట అవసరము.

- కర్మ యొక్క లోతైన కదలిక తెలుసుకొనిన యెడల దుఃఖముల యొక్క మర్మము బోధపడును.

-- దుఃఖ కారణమును వదలిన యెడల సహజంగానే దుఃఖ నివృత్తి అగును.

ఇప్పుడు మనము దుఃఖ స్వరూపమును తెలుసుకొనెదము.

దుఃఖములు మూడు రకములుగా ఉండును.

(1) దైవిక
(2) శారీరిక (దైహిక)
(3) భౌతిక (సామూహిక)

① మనస్సుకు సంబంధించిన దుఃఖములు దైవిక దుఃఖములు అనబడును. ఉదాహరణకు చింత, కోపము, అవమానము, శత్రుత్వము, భయము, శోకము మొదలగునవి.

② శరీరమునకు కలిగెడి దుఃఖములు దైహికమైనవి. ఉదాహరణకు రోగము, దెబ్బ, గాయము, విషము మొదలగు వాటి ప్రభావము వలన కలుగు కష్టములు.

③ అకస్మాత్తుగా సంభవించునవి భౌతిక దుఃఖములు. ఉదాహరణకు భూకంపము, దుర్భిక్షము, అతివృష్టి, అంటు రోగములు, యుద్ధములు మొదలగునవి.

☆ ఈ మూడు దుఃఖములు మన శారీరిక, మానసిక మరియు సామాజిక కర్మల ఫలితములు.

① మానసిక పాపముల యొక్క పరిణామము వలన దైవిక దుఃఖములు వచ్చును.

② శారీరిక పాపముల ఫలితము వలన దైహిక దుఃఖములు సంభవించును.

③ సామాజిక పాపముల వలన భౌతిక దుఃఖములు ఉత్పన్నము అగును.



## దైవిక (మానసిక) దుఃఖములు

① దైవిక దుఃఖము లేదా మానసిక కష్టము ఉత్పన్నము అగుటకు మానసిక పాపములే కారణము.

ఇవి స్వేచ్ఛా పూర్వకముగా తీవ్రమైన భావనల వలన ప్రేరణ రూపొంది చేయబడును. ఉదాహరణకు ఈర్ష్య, కృతఘ్నత, మోసము, గర్వము, క్రూరత్వము, అహంకారము, స్వార్థము మొదలగునవి.

పొగ కారణంగా గోడ నల్లగా తయారయినట్లు, లేదా నూనె వలన బట్ట మురికిగా అయినట్లు, చెడు తలంపులు కారణంగా అంతః చైతన్యముపై ఆ మాలిన్య ప్రభావము పడును.

☆ ఆత్మ స్వాభావికముగా పవిత్రమైనది.
అది తనపై చెడు ఆలోచనల ప్రభావమును, మాలిన్యమును ఏ విధముగా పోగొట్టుకొందునా? అని ఆలోచించుచుండును.

పొట్టలో హానికరమైన వస్తువులు ఉండుట వలన, పొట్ట వాటిని డోకు లేదా మలము రూపములో బయటకు పంపును.

☆ ఇదే విధముగా తీవ్రమైన కోరికతో, తెలిసి చేసెడి పాపములను బయటకు పంపుటకు ఆత్మ ఆతురపడుచుండును.

-- మనము వాటిని కొంచెము కూడా తెలుసుకొనలేము. కాని ఆత్మ లో లోపల తన భారమును తొలగించుటకు వ్యాకుల పడుచుండును.

బాహ్యమైన మనస్సు లేదా స్థూల బుద్ధికి ఆ అదృశ్య ప్రణాళిక కొంచెము కూడా తెలియదు.

☆ కాని అంతర్మనస్సు తన భారము పోగొట్టెడి అవకాశములను ప్రోగు చేయుచుండును.

అవమానము, అపజయము, శోకము, దుఃఖము మొదలైనవి ప్రాప్తించినచో, ఇటువంటి పరిస్థితులు ఎక్కడ నుండో, ఏదో ఒక రోజున, ఏదో విధంగా లాగుకొని వచ్చుట వలన దుర్భావనలు, పాపపు ఆలోచనలకు ఈ అప్రియ పరిస్థితులలో సమాధానము లభించును.

శరీరం ద్వారా చేయబడిన దొంగతనము, దోపిడీ, వ్యభిచారము, అపహరించుట, హింస మొదలైన వానిలో మనస్సే ప్రధానము.

హత్యచేయుటలో చేతికి ఏ విధమైన స్వార్థము ఉండదు. కాని మనస్సు యొక్క ఆవేశము పూర్తి అగును. ఇటువంటి పనులు జరుగునపుడు ఇంద్రియములకు సుఖము కలుగదు.

కానీ మనస్సు యొక్క దుష్ట కోరిక పూర్తియగును.

☆ మానసిక పాపమని చెప్పబడు ఇటువంటి పాపములకు ఫలితముగా మానసిక దుఃఖములు కలుగుచుండును.

భార్య, పుత్రుడు మొదలైన ప్రియమైనవారి మృత్యువు, ధననష్టము, లోకనింద, అవమానము, పరాజయము, అపజయము, దరిద్రము మొదలగు మానసిక దుఃఖములు కలుగును.

☆ వాని వలన మనిషిలో మానసికమైన వేదన ఏర్పడును. శోకము ఉత్పన్నమగును.

-- బాధపడి ఏడ్చుట, అరచుట, కన్నీరు కార్చుట, తలకొట్టుకొనుట జరుగును.



☆ దీని వలన వైరాగ్య భావనలు ఉదయించును. భవిష్యత్తులో అధర్మము చేయకుండ ధర్మములో నిమగ్నమయ్యే ప్రవృత్తి పెరుగును.

☆ స్మశానములో స్వజనుల చితి చూసిన వెంటనే జీవితమును సదుపయోగము చేయవలెనన్న భావనలు వచ్చుట మనము చూచుచుందుము.

-- ధననష్టము జరిగినపుడు మనిషి భగవంతుని పిలుచును.

-- అపజయము పొందిన వ్యక్తి గర్వము నాశనమగును.

-- మత్తు దిగిన వెంటనే చేయవలసిన పని తెలియవచ్చును.

☞ మానసిక దుఃఖముల ఉద్దేశ్యము మనస్సులో ఉన్న ఈర్ష్య, కృతఘ్నత, స్వార్థము, క్రూరత్వము, నిర్దయ, మోసము, అహంకారము, గర్వము మొదలగునవి పోగొట్టుటయే.

-- ఆత్మపై పేరుకొని ఉన్న ప్రారబ్ధ కర్మల పాపపు సంస్కారములను తొలగించుటకు దుఃఖములు వచ్చును.

-- 'బాధ మరియు వేదనల ప్రవాహము'
ఆ పూర్వ కృత్యముల ప్రారబ్ధ కర్మల యొక్క నికృష్ట సంస్కారములను కడుగుటకు ప్రకటితమగును.

## దైహిక (శారీరిక) దుఃఖములు

దైవికమైన అనగా మానసిక కష్టముల కారణము అర్థము చేసుకొనిన తరువాత ఇప్పుడు శారీరిక కష్టముల కారణము తెలుసుకొనవలెను.

✡ జన్మించినపుడే అంగవైకల్యము లేదా పిత్ళ సంబంధమైన రోగములకు కారణము పూర్వజన్మలో ఆ అంగములను దురుపయోగము చేయుటయే.

చనిపోయిన తరువాత సూక్ష్మ శరీరము నిలచిపోవును. క్రొత్త శరీర నిర్మాణము ఈ సూక్ష్మ శరీరము ద్వారా జరుగును.

✡ ఈ జన్మలో ఏ అంగము యొక్క దురుపయోగము జరిగెనో ఆ భాగము సూక్ష్మ శరీరములో బలహీనమగును.

ఉదాహరణకు ఒక వ్యక్తి అతిగా కామ పీడితుడైన అతని సూక్ష్మ శరీరములో ఆ అంగము బలహీనమగును. ఫలితముగా అతడు వచ్చే జన్మలో నపుంసకుడగుట సంభవమగును.

✡ ఈ నపుంసకత్వము కేవలము కఠిన దండనయేకాక, ఆ అంగమును బాగుచేయు ఒక ఉత్తమమైన పద్ధతి.

-- కొంత సమయము ఆ అంగమునకు విశ్రాంతి లభించినచో ముందరి రోజులలో అది సమర్థవంతమైనదిగా తయారగును.

శరీరము మరియు మనసు కలిసిచేసెడి పాపము కడుగుట కొరకు జన్మించుటతోనే రోగములు వచ్చుట లేదా బాలుడు అంగవైకల్యములో పుట్టుట జరుగుచుండును.

శరీర భాగము నష్టమగుట లేదా బలహీనమగుట వలన ఆ అంగము అధికమైన పనిచేయునవసరం లేదు. అందువలన సూక్ష్మ శరీరము యొక్క ఆ భాగము విశ్రాంతి పొంది వచ్చే జన్మ కొరకు మరల తాజాగా తయారగును.



☆ మానసిక దుఃఖములు కలుగుట వలన మనస్సు యొక్క పాప భారము కడుగబడును.

మానసిక పాపము కూడా శారీరక పాపముతో కలిసి మెలిసి ఉండును. అది ఒకవేళ రాజదండన, సమాజ దండన లేదా ప్రాయశ్చిత్తము ద్వారా ఈ జన్మలో పోగొట్టబడకపోయినచో, అది వచ్చే జన్మలో సంక్రమించును. కాని ఒకవేళ పాపము కేవలము శారీరకమైనది లేక అందులో మానసిక పాపము కలయిక తక్కువగా ఉన్నప్పుడు శారీరక ప్రకృతి ద్వారా శీఘ్రముగా పోగొట్టబడును.

ఉదాహరణకు మత్తుమందు సేవించిన ఉన్మాదము వచ్చును. విషము తినిన మరణించును. ఆహార విషయములలో మార్పులు జరిగిన జబ్బుచేయును.

✡ ఈ విధముగ శరీరము తన సాధారణ దోషములను త్వర త్వరగా పోగొట్టు కొనును. తద్వారా ఈ జన్మ యొక్క అనుభవము ఈ జన్మలోనే పొందును.

కానీ శారీరిక దుర్గుణములతో పాటు మానసికమైన వాని కలయిక ఉన్నచో, వచ్చే జన్మలో వాట ఫలప్రాప్తి పొందుట కొరకు సూక్ష్మ శరీరము వెంట వెళ్ళును.

## భౌతిక (సామూహిక) దుఃఖములు

ॐ భౌతిక కష్టములకు మన సామాజిక పాపములే కారణము.

మానవజాతి మొత్తము ఒకే సూత్రములో బంధింపబడి ఉండును.

విశ్వవ్యాపితమైన జీవితతత్త్వము ఒక్కటే.
ఆత్మ సర్వవ్యాపి.

ఒక ప్రదేశములో యజ్ఞము చేసిన ఎడల మిగిలిన ప్రదేశములలోని వాయువు కూడా శుద్ధి చేయబడును.

ఒక ప్రదేశములో దుర్గంధము వ్యాపించిన దాని ప్రభావము మిగిలిన ప్రదేశములలో కూడా వ్యాపించును.

- ఈ విధంగా ఒక మనిషి యొక్క చెడు కర్మలకు మిగిలిన వారు కూడా బాధ్యులగుదురు.

ఒక దురాచారి అయిన వ్యక్తి తన తల్లిదండ్రులను, కుటుంబాన్ని సిగ్గుపడునట్లు చేయును. ఆ వ్యక్తి పనులతో కుటుంబం యొక్క కర్తవ్యం కలిసియుండుట వలన వారందరు సిగ్గుపడవలసి వచ్చును.

కుటుంబము లేదా ఇంటిలోనివారు, సుశిక్షితుడు, సత్ప్రవర్తన అవలంబింపకుండా తమ కుమారుని దుష్టునిగా మారునట్లు ఎట్లు వదలివేసిరి?

- దీనికి ఆధ్యాత్మికమైన బాధ్యత కుటుంబము వారిది.

చట్టము ద్వారా అపరాధికి శిక్ష లభించును. ఈ విషయములో మన అపరాధము ఎంత వరకు ఉన్నది అని కుటుంబము వారి యొక్క ఆత్మ స్వయముగ సిగ్గుపడును.

- సమాజము మొత్తము ఒకే సూత్రములో బంధింపబడుట వలన తమలో తాము ఒకరు మరొకరి హీనత్వమునకు బాధ్యులగుదురు.



ప్రక్కవారి ఇల్లు తగులబడుచుండగా ఇంకొకరు నిలబడి తమాషా చూచినచో, కొంచెము సేపటి తరువాత అతని ఇల్లు కూడా తగులబడును. పేటలోని ఒక ఇంటిలో కలరా వ్యాపించినచో మిగిలిన వారు దాని నివారణకు ప్రయత్నించనిచో వారికి కూడా కలరా సోకును.

ఏ వ్యక్తి అయినా ఏదైనా దొంగతనము, బలాత్కారము, హత్య, దోపిడి మొదలగు వానిని చూస్తూ, సామర్థ్యము ఉండి కూడా ఆపుటకు ప్రయత్నించనిచో, సమాజము వానిని ద్వేషించును. అతడు చట్టప్రకారము కూడా శిక్షార్హుడగును.

- ప్రతి మనిషి స్వయంగా సదాచార జీవితం గడుపుటయే కాక, ఇతరులు అవినీతి మార్గమున నడువకుండా చేయగలిగినంత ప్రయత్నము చేయవలెనని భగవంతుని నియమము.
- ఒకవేళ ఏదైనా దేశము లేదా జాతి తన స్వార్థములో నిమగ్నమై, ఇతరుల చెడు కర్మలను నిరోధించక, సదాచారము పెరుగుటకు ప్రయత్నించనిచో, వాటికి కూడా ఆ పాపము ప్రాప్తించును.
- ఆ స్వార్థపరత్వమునకు సామూహిక పాపము వలన సామూహిక దండన లభించును.
  భూకంపము, అతివృష్టి, అనావృష్టి, దుర్భిక్షము, మహా యుద్ధముల కారణంగా ఇటువంటి దుష్ఫలితములు కలుగును.

-- సామూహిక పాపములో స్వార్థపరత్వమునకు ప్రాధాన్యము ఇవ్వబడి పరోపకారము ఉపేక్షింపబడును.

అన్యాయము చేయు ధనికుల కంటే మూగపశువుల వలె జీవితము గడుపు అమాయకపు ప్రజలపై దైవీ ప్రకోపము అధికముగుట

చూచుచుందుము. అతివృష్టి, అనావృష్టి యొక్క కష్టములు బీద రైతులు ఎక్కువగా సహించుచుండ వలసివచ్చును.

- అన్యాయము చేయువారికంటే, అన్యాయము సహించువారికి అధిక పాపము కలుగుట దీనికి కారణము.
- "పిరికివాడు క్రూరునికి తండ్రి వంటివాడు" అని చెప్పెదరు.

తనపై అధికారము చెలాయించుటకు ఎవరో ఒకరిని చుట్టముగా పిలువబడుట పిరికితనములోని గుణము. గొర్రె మీద ఉన్న ఉన్నిని ఏ గొల్లవాడు వదలినా ఎవరో ఒకరు దానిని కోసివేయును.

- పిరికితనము, బలహీనము, అవిద్య అనేవి మహాపాతకములు.

ఇటువంటి పాతకములపై భౌతిక కోపము అధికముగా ఉండుటలో ఆశ్చర్యము లేదు.

- పిరికితనమును పోగొట్టి, వానిలోని స్వాభావిక చైతన్యము మేల్కొలిపి, పాప రహితముగ చేయుటకు అదృశ్యశక్తి ద్వారా ఇటువంటి సంఘటనలు సంభవిస్తూవుంటాయి.

-- ఈ భౌతిక దుర్ఘటనలు సృష్టి దోషములు కాక మన దోషములే.

-- అగ్నిలో కాల్చబడిన బంగారమువలె మనలను స్వచ్ఛముగా చేయుటకు ఈ కష్టములు మాటిమాటికీ మనలను దయతలచి వచ్చుచుండును.

-- ఈ విధంగా ప్రపంచానికి గట్టి హెచ్చరికలు చేసి, సామాజిక దోషము పెంచకుండునట్లు చేయును.



# మూడు రకాలైన కర్మలు

దైవిక, దైహిక, భౌతిక దుఃఖముల వివరణ పైన పేర్కొనబడిన పంక్తులలో ఇవ్వబడినది.

ఎటువంటి పాప పుణ్యములకు ఫలము ఎంత సమయములో లభించును అనునది ఇప్పుడు మనము వరస క్రమములో తెలుసుకొందము.

మూడు రకాలైన దుఃఖములను నిరూపించుటకు ముందు మనము మూడు రకాలైన కర్మలను తెలుసుకొనుట అవసరము.

రోజంతా మనము చేయు పనులను పరీక్షించుకొన్నచో, అవి మూడు శ్రేణులలో విభజింపబడును. అవి,

① సంచిత కర్మలు.

② ప్రారబ్ధ కర్మలు,

③ ఆగామి కర్మలు.

ఈ మూడు రకములైన కర్మలను ప్రోగుచేసుకొనుట మన సంస్కారముపై ఆధారపడియుండును.

మనిషి యొక్క అంతః చైతన్యము తరతమ భేదభావములు లేక సత్య నిష్ఠుడైన న్యాయాధికారి వలె ప్రతి ఒక్క మంచి చెడు పనుల వివరణ ముద్రించు చుండునని పాఠకులు ఇంతకు ముందు చదివియున్నారు.

## సంచిత కర్మలు

కొన్ని పనులు మనకు తెలియకుండా జరుగును.

ఉదాహరణకు చెడు నడత గల పేటలో లేదా సత్సంగములో ఉండుట వలన వాని ప్రభావము మనపై ఎంతో కొంత గుప్తరూపంలో ప్రభావము చూపును.

ఈ ప్రభావము పడినప్పటికి వాటిని మనము ఇష్టపూర్వకంగా స్వీకరించలేదు. అందువలన అవి తక్కువ ప్రభావము కలిగినవై మన అంతః చైతన్యములో ఏదో ఒక మూల పడివుండును.

ఇటువంటి హీన సంస్కారములు కలిగించు వానిని సంచిత కర్మలని చెప్పుదురు.

❊ ఏ పనులు వశములోలేక అణగద్రొక్కబడి, అసహాయ పరిస్థితిలో చేయవలసివచ్చునో, ఒక వేళ తన వశమైనచో ఇటువంటి పనులు ఎప్పటికీ చేయను అను భావము కలుగుచుండునో,

-- అటువంటి నిస్సహాయతతో ఏ పనులు చేయబడునో, మనస్సు దేనికి విరుద్ధంగా తిరుగుబాటు చేయుచుండునో,

-- ఏ పని స్వభావానికి విరుద్ధంగా చేయబడునో, దాని యొక్క సంస్కారములు తేలికైన, సంచిత కర్మల శ్రేణిలోనికి వచ్చును.

❊ ఈ సంచిత కర్మల సంస్కారములు చాలా బలహీనంగా మరియు తేలికగా ఉండును.
అందువలన అవి మనోభూమిలో ఏదో అజ్ఞాతమైన మూల ఇమిడి, వేల సంవత్సరముల వరకు ఉండును.



వాటికి బయటపడే ఏదైనా మంచి అవకాశము రాని యెడల అణగద్రొక్కబడి ఉండును. కాని ఒక వేళ అదే విధమైన చెడుకర్మ ఎప్పుడైనా తెలిసి స్వేచ్ఛగా, ప్రత్యేకముగా మనస్సుతో చేసిన ఎడల మూలన ఉండిన సంచిత సంస్కారము మొత్తము కూడ ఎవరో పిలచినట్లుగా బయటకు వచ్చును.

మంచి గుర్రముల గుంపులో పడి కుంటి గుర్రము కూడా నడువగలుగును. అదే విధంగా అవి కూడా సమాధి నుండి బయటపడి జీవించినట్లుగా, పుచ్చిన విత్తనము కూడా మంచి భూమి, మంచి వర్షము పొంది మొలకెత్తినట్లుగా ఈ సంచిత సంస్కారములు బలము పుంజుకుని, వాని ధైర్యము రెట్టింపగును.

❊ కాని ఒక వేళ ఆ సంచిత సంస్కారములు నిరంతరము వ్యతిరేక స్వభావముగల బలమైన కర్మల సంస్కారముల వెంట ఉండిన ఎడల అవి నష్టమగును.

వేడి ప్రదేశములో ఉంచబడిన కుండలో నీరు వేడి ప్రభావముచే చివరకు ఒకటి రెండు నెలలలో ఇగిరిపోవును.

❊ అదే విధంగా ఉత్తమ కర్మల సంస్కారాలు ప్రోగుచేస్తూ వుండినచో, చెడు సంస్కారాలు వాని వేడిలో ఇగిరి నష్టమగును.

❊ తీర్థయాత్ర మొదలైన శుభకర్మల వలన ఎన్నో జన్మల పాపములు నష్టమగును అని ధర్మ గ్రంథములచే చెప్పబడుచున్నవి.

-- నిజముగా వాటి సంకేతము ఇటువంటి తక్కువ శక్తి గల సంచిత సంస్కారానికి సంబంధించినదే.

✻ ఈ విధంగా మంచి మరియు చెడు రెండు రకములైన సంచిత కర్మ సంస్కారములు, అనుకూల పరిస్థితిలో వృద్ధి చెందితే, ప్రతికూల పరిస్థితిలో నశిస్తాయి.

## ప్రారబ్ధ కర్మలు

కొన్ని మానసిక కర్మలు స్వేచ్ఛా పూర్వకముగా, ఉద్దేశ్య పూర్వకముగా, తీవ్ర భావనలచే ప్రేరణ పొంది చేయబడుచుండును.

ఈ కార్యములు విశేషమైన మనోయోగముతో చేయబడును. అందువలన వాటి సంస్కారము కూడా చాలా బలమైనది అగును.

హత్య, దోపిడి, కృతఘ్నత, దొంగతనము, వ్యభిచారము మొదలైన క్రూరకర్మలకు అంతఃకరణ నందు తీవ్రప్రతిఘటన జరుగు చుండును. అటువంటి వ్యతిరేక తత్వములను బయటకు పంపుటకు ఆధ్యాత్మిక పవిత్రత నిరంతర ప్రయత్నము చేయుచు ఏదో ఒక రోజు వానిని వెలికి తీసి బయటకు పంపును.

మన అంతఃచైతన్యము నిష్పక్ష న్యాయాధికారి వలె మన యొక్క పనులను చూచుచూ, వాని ఎక్కువ తక్కువ పరిమాణము లను అనుసరించి శిక్షించు ఏర్పాటు చేయుచుండును.

మానసిక దండన దానంతట అదే లోలోపల పూర్తి అవదు. దాని కొరకు ఇతర సాధనముల అవసరము ఉండును.

✻ శిక్షాకార్యము పూర్తి యగుటకు సూక్ష్మలోకము నుండి అదే విధమైన సంఘటనా క్రమమును ఏర్పరచుటకు మన యొక్క అంతః చైతన్యము ఒక వాతావరణమును తయారుచేయును.



-- ఇలా తయారుచేయుటకు ఒక్కొక్కసారి చాలా సమయము పట్టును.

మోస స్వభావమును నిరోధించుటకు శోకరూపమైన దండన అవసరము అగును. అప్పుడు మోసము ఏ స్థాయిలో ఉన్నది, దానిని ఏ స్థాయిలోగల శోకముతో పూర్తి చేయబడునో చూడబడను.

అంతఃచైతన్యము అటువంటి పరిస్థితులు ఉత్పన్నము చేయుట యందు నిమగ్నమై ఉండును.

✻ ఉదాహరణకు మోస స్వభావము గల వ్యక్తిని సంస్కరించుటకు అంతః చైతన్యము 10 సంవత్సరములు మాత్రమే జీవించ గలిగిన ఆత్మను పుత్రుని రూపంలో జన్మింపజేయును.

-- పుత్రుడు జన్మించిన పది సంవత్సరాల తరువాత మన అంతః ప్రేరణ గుప్త రూపములో పుత్రునిపై దౌర్జన్యము చేసి,
అతడు జబ్బు వలన మరణించునట్లు చేసి,
శోకించుటకు గల పరిస్థితులను ఉత్పత్తి చేయును.

✻ ఇటువంటి పరిస్థితులు తయారు చేయుటలో కేవలం ఒంటరిగా జరుగక రెండవ పక్షము యొక్క సహకారంతో జరుగును.

-- రెండు చైతన్యములు తమ కొరకు అవకాశములు వెదుకుచూ తిరుగు చుండును.
ఎప్పుడు వాటి ఉద్దేశ్యము నెరవేరు అవకాశము దొరుకునో, అప్పుడు ఒక సంఘటనకు ఆధారము ఏర్పడును.

-- ఇటువంటి పనులలో చాలా సార్లు ఒకటి, అంతకంటె ఎక్కువ జన్మల సమయము పట్టును.

కన్యకు వరుడు, వరుని కొరకు కన్యను వెదుకుట చాలా రోజుల వరకు జరుగుచుండును. రెండు వైపులా రాజీ కుదిరినచో వివాహము చాలా త్వరగా జరుగును.

ఇదే విధముగా తండ్రికి పుత్రశోకము, పుత్రునికి అల్పాయుష్షు యొక్క సంయోగము, ఈ రెండు విధానములు ఎప్పుడు సరిగా తయారగునో, అప్పుడు అవి ఒక చోట కూర్చబడును.

ఆఫ్రికాలో వెన్సెస్ అను పేరుగల ఒక 10 అడుగుల ఎత్తైన పొద ఉన్నది. దాని కొమ్మల నుండి తీగల వంటి అంకురములు మొలకెత్తును. ఈ అంకురములు పెరిగి గాలిలో ఇటు అటు ఊగుచుండును. ప్రక్కన ఉన్న అంకురములు వాటిని స్పర్శించిన ఎడల అవి రెండూ తమలో తాము కలుపబడి త్రాడువలె బలపడి ఒక్కటిగా తయారగును. రెండవ అంకురము కలయిక లేనంత వరకు ఆ తీగ పెరుగుచునే ఉండును.

ఆ అంకురముల కలయికను బట్టి కొన్ని తీగలు నాలుగు లేక ఆరు అంగుళముల దూరములో, కొన్ని నాలుగు అడుగుల దూరము తరువాత కలియుట సంభవించును.

కర్మ ఫలితముల పరిస్థితి కూడా ఇదే విధముగా ఉండును.

శారీరిక దండన ఈ విధముగా ఉండదు. అది వెంటనే జరుగుతుంది. ఉదాహరణకు విషము తినిన వెంటనే మరణించుట జరుగును.

కాని మానసిక దండన నిందాజనకమైనది.



ఉదాహరణకు క్రూరత్వముచే ప్రేరణ పొంది ఎవరినైనా హత్యచేసిన, ఒక వేళ అది బయటపడినచో చట్టము ద్వారా దండన విధింపబడుచుండును.

※ ఒకవేళ హత్య చేసినవాడు తన పనిని దాచుకున్నచో అతని అంతఃకరణ వెంటనే పాపమునకు శిక్ష విధించదు.

శ్రీ కాని ఆ రోజు నుండి వెన్సెస్ చెట్టువలె తీగలు వెదజల్లి, హింసా వృత్తిని అసహ్యించుకొనుటకు హింసలో ఏ దుఃఖము ఉండునో, ఆ అనుభవమును ఏ విధముగా అతనికి చూపుదునా అని వెదకుచుండును.

ఎప్పుడైతే రెండవ వైపు నుండి సరియైన తీగ లభించునో, అప్పుడు రెండూ తమలో తాము చుట్టుకొని ఒక నిర్ధారిత సంఘటనకు ఆధారమగును.

పైన చెప్పబడిన కారణములలో అప్పుడప్పుడు అకస్మాత్తుగా సత్కర్మ చేస్తూ కూడా దుఃఖము పొందుట, చెడు పనులు చేసినా దుఃఖము లభింపకుండుటకు కారణము, దానికి తగిన పరిస్థితి తయారగుటలో ఆలస్యము జరుగుటయే.

ఎవరో ఆత్మ దర్శనము పొందిన యోగులు భవిష్యత్తులో నీకు ఇది జరుగునని చెప్పుదురు. నిజముగా అదే విధముగా జరుగును.

శ్రీ మనిషి పరతంత్రుడు. ప్రారబ్ధములో ఏ విధముగా వ్రాయబడెనో అదే విధముగా జరుగును.

-- ఇటువంటి విషయములలో సందేహము కూడదు.

❊ ఆత్మదర్శులైన మహానుభావులు భవిష్యత్తు చెప్పుట మనిషి పరతంత్రత యొక్క కారణము కాదు.
వారి ప్రారబ్ధకర్మ ఇరువైపుల నెట్టుకొని వచ్చెను. కనుక దానిని వదిలించుకొనుట కష్టము అని వారికి తెలిసియుండును. తమ సూక్ష్మదృష్టి వలన ఆ పరిస్థితిని చూసి దానిని బయటపెట్టెదరు.

కేసు యొక్క ఫైలు చూసి అధికారి స్వభావము తెలిసి, ఏ రకమైన తీర్పు వచ్చునో ఆ అధికారి యొక్క ఏజెంట్ అది చెప్పును.

కాని వాది, వాదము, సాక్ష్యము, సాక్ష్యము చెప్పువాడు, న్యాయవాది యొక్క గొప్పతనము ఏమీలేదని కాదు.

వీని ప్రారబ్ధములో ఏమి వ్రాయబడినదో అది చెప్పుటకు అర్థమేమనగా, వీడు ఒక సమయములో ఇటువంటి పనిచేసెను. దాని ఫలితము ఇప్పుడు జరుగుచున్నది.

❊ అదృష్టము, ఏర్పాటు అనునవి రెండు మాటలు కావు.
అవి ఒక వస్తువుకు ఉన్నటువంటి రెండు పేర్లు. కర్మ పరిపక్వము చెంది ఫలితము లభించిన దానిని అదృష్టము అందురు.

పచ్చిమామిడి "ఏర్పాటు".
పండిన మామిడి "అదృష్టము"

క్రొత్తగా చేయబడిన కర్మలు. ఏర్పాట్లు.
అవి ముందు ముందు అదృష్టములుగా మారును.

ఇదే విధముగా పూర్వపు ఏర్పాట్లు ప్రస్తుత ఫలితములను కలుగజేసెడి సమయములో అదృష్టములని పిలువబడును.



కర్మ దూడ వంటిది
ప్రారబ్ధము ముసలి ఆవు వంటిది.

సమయము యొక్క వ్యవధి వలన ఒక వస్తువునకు రెండు పేర్లు వచ్చెను.

మానసిక పాపములకు ఫలితము ఏ విధముగా లభించునో, అది ఆలస్యమగుటకు గల కారణములు పాఠకులకు ఇప్పుడు అర్థమై ఉండవచ్చును.

ఈ విధంగా ఆపదలు క్రమముగా ఏర్పాటు చేయబడి వచ్చుచుండును. కాని ప్రజలు వానిని భగవంతుడు కోపించుట, భగవదేచ్ఛ. ప్రపంచము దుఃఖమయము మొదలైన శబ్దముల ద్వారా మనస్సును సంతోషపెట్టెదరు.

❊ యదార్థముగా ఈశ్వరుడు ఎవరి కొరకు కూడ దుఃఖమును, శోకమును ఏర్పరచడు.
కష్టములో పడవేయవలెననే కోరిక కూడా ఆయనకు లేదు.

-- అంతేకాదు. ఈ ప్రపంచము దుఃఖమయము కూడా కాదు.

సాలీడు తనంతట తానే గూడు నేయును. దానిలో స్వయంగా చిక్కుకొని. కొట్టుకొనుచు, వ్రేలాడుచుండును.

❊ మనసును అశుభమైన, అధర్మమైన పాపిగా చేసి తమ కొరకు దుఃఖము, ద్వంద్వములను ముళ్ళు నాటుకొనెదరు.

-- అవి గ్రుచ్చుకొనగనే ఏడ్చుట, అరుచుట, ఇతరులపై దోషము నెట్టివేయుట చేయుదురు.

※ ప్రారబ్దము యొక్క ఫలితము ఊహించని విధంగా ఉండును.

ఉదాహరణకు రోగము వలన మృత్యువు, ఇల్లుకూలిపోవుట, ధనము పోగొట్టుకొనుట, జారిపడిన దెబ్బ తగులుట, అవయవము పోగొట్టుకొనుట మొదలగునవి ప్రారబ్దము వలన జరుగును అనెడి విషయము మనము స్పష్టముగా తెలుసుకొనవలెను.

※ చాలా సందర్భాలలో ఇతరుల ద్వారా ఉద్దేశ్యపూర్వకంగా ఇటువంటి కర్మలు చేయబడవు.

ఎందుకంటే దానిలో రెండు చెడు స్వభావములు ఉన్నవి. ఒకటి అపకారము పొందు వ్యక్తులకు ప్రతీకారముఉత్పన్నమైన ఎడల వానిలో ఆ దుర్గుణము మరింత పెరుగును. దీని వలన వాని మనస్సు ఉద్విగ్నత మరింత అధికమగును. రెండవది అపకారము చేయు వ్యక్తులు అదే చక్రములో చిక్కుకొనుట జరుగును.

※ ఉద్దేశ్యపూర్వకముగా వ్యక్తుల ద్వారా ఏ కర్మలు చేయబడుచున్నవో ఆ కర్మలు "క్రొత్తవి".

-- ఆకస్మిక పద్ధతిలో వచ్చు కష్టములు, "ప్రారబ్ధము" వలన అనుభవింప వలసినవి.

### ఆగామి కర్మలు

ఆగామి కర్మలు శారీరికమైనవి.
వాటి ఫలితములు వెనువెంటనే లభించుచుండును.

మత్తు పదార్థము సేవించిన వెంటనే ఉన్మాదము వచ్చును.



విషము తినిన వెంటనే మృత్యువు వచ్చును.

శరీరము జడపదార్థములతో నిర్మితమైనది. భౌతిక పదార్థములు స్థూల ప్రధానమైనవి. వానిలో వెంటనే మార్పులు కలుగును.

అగ్నితో వెంటనే చేయి కాలుట జరుగును. నియమ విరుద్ధముగా ఆహార వ్యవహారము చేసిన రోగము, దుర్బలత ఆక్రమించుట వెంటనే జరుగును. వానిని శుద్ధి చేయుట కూడ శీఘ్రముగా జరుగును.

కూలీవాడు కష్టపడగానే ప్రతిఫలముగా డబ్బులు లభించును.

※ ఏ విధమైన మానసిక బంధన లేకుండా కేవలము శరీరము ద్వారా శరీరము కొరకు చేయబడు కర్మలను "ఆగామి" కర్మలు అందురు.

※ సంచిత కర్మల ఫలితము లభించుటలో సందిగ్ధము కలుగును.

-- ఒకవేళ సమయం అనుకూలించినచో అవి ఫలితం ఇచ్చును. లేనిచో వ్యతిరేక పరిస్థితులను ఎదుర్కొని నష్టమగును.

※ ప్రారబ్ద కర్మల ఫలితములు లభించుట నిశ్చయము. కాని వాటికి అనుకూల పరిస్థితులు ప్రాప్తించుటకు కొంత సమయము పట్టును.

-- ఈ సమయము ఎన్ని రోజులకు వచ్చును అనుదానికి నియమములేవీ లేవు. కొన్ని ఈ రోజుకు ఈ రోజే జరుగవచ్చును. లేక కొన్ని జన్మల వ్యవధిలో కూడ జరుగవచ్చును.

-- హఠాత్తుగా సంభవించుచు, వాటిలో మనిషి యొక్క వశములో లేనివి ప్రారబ్ద కర్మల ఫలితములగును.

❖ పురుషార్థముల అవహేళనచే కలుగు అపజయములు ఎప్పటికీ ప్రారబ్ధ కర్మల ఫలితములని చెప్పబడవు.

❋ నిశ్చిత ఫలము నిచ్చు శారీరిక కర్మ ఆగామియని చెప్పబడును. వీటి ఫలితాలు లభించుటకు అధిక సమయం తీసుకొనబడదు.

ఈ విధంగా మూడు రకాలైన కర్మలు మరియు వాటి ఫలితం లభించుటకు సంబంధించిన విషయములు పైన పేర్కొనబడినవి.

❋ కష్టముల స్వరూపము అప్రియమైనది. తాత్కాలికముగా వాటి అనుభవము చేదుగా ఉండును.

-- కానీ చివరకు అవి జీవికి శుభకరమైనవి మరియు ఆనందదాయకమైనవని ఋజువగును.

-- వాని వలన దుర్గుణములు నిష్క్రమించుటకు, సద్గుణముల అభివృద్ధికి అసాధారణ సహాయము లభించును.

❋ ఆత్మిక ప్రగతిలో విఘ్నము కలుగకుండుట కొరకే ఆనంద స్వరూపమైన ఆత్మకు కష్టములు ఏర్పాటు చేయబడినవి.

తాళంచెవి త్రిప్పుట ద్వారా గడియారము యొక్క సమయం సరి చేయబడును. భోజనము వండుటకు అగ్ని యొక్క వేడి అవసరము. సైకిల్ సరిగా తిరుగుటకు ఫెడల్ నడుపుట చేయబడును.

❋ అదే విధంగా జీవితము యొక్క సుఖ, అభివృద్ధుల కొరకు కొంచెము కష్టములు అవసరము.

-- ప్రపంచములో ఏ ఏ కష్టములు ఉన్నవో, అవి అన్నియు ఈ విధమైనవే.



❋ కాని జ్ఞాపకము ఉంచుకొనవలసిన విషయమేమనగా, దుఃఖముల తక్కువ, ఎక్కువలు మన అన్యాయ, అధర్మ అనర్థముల ఫలితములు.

ఆత్మ దుఃఖరూపమైనది కాదు.
జీవితము కూడా దుఃఖమైనది కాదు.
ఈ ప్రపంచము కూడా దుఃఖమయమైనది కాదు.

❖ మీరు దుఃఖములకు భయపడవద్దు, చలించవద్దు. వాటిని చూసి చింతించవద్దు, కలత చెందవద్దు.

-- కాని వానిని సంహించుటకు తయారగుము. కఠిన స్వభావముగల నిజమైన సహృదయ మిత్రుని వలె వానితో భుజములు కలుపుము.

-- అతడు కఠినముగా మాట్లాడును. అప్రియమైన చర్చలు జరుపును. కాని వెళ్ళునపుడు చాలా సరుకుల ఖజానా కానుకగా ఇచ్చును.

❖ వీరుడైన సిపాయి వలె గుండె తెరచి నుంచాలి. వచ్చే దుఃఖములను, "రండి! నేను మిమ్మల్ని పుట్టించితిని. నేను మిమ్మల్ని దరి చేర్చుకొందును" అని చెప్పుము.

-- ఇంకను ఈ విధముగా చెప్పుము. "దురాచారముగల వేశ్యవలె మిమ్మల్ని జారిణ పురుషుని వలె దాగుకొను లేదా పారిపో అని నేను కోరను. సతీసాధ్వి యొక్క ధర్మపుత్రునివలె (ఓ కష్టమా!) నీవు నా ఒడిలో ఆనందముగా ఆడుకొనుము."

-- "నేను నిన్ను చూచి ఏడ్చు పిరికివానిని కాదు.
నపుంసకుడిని కాదు.
నీ భారమును మోయుటకు భయపడువాడను కాదు!"

-- "స్వయముగా చేసిన కర్మల ఫలితములను అనుభవించకుండా దాగుకొను మిథ్యాచారిని కూడ కాదు.
నేను సత్యము, శివము, సుందరమై ఉన్నాను."

-- "నా అజ్ఞానము యొక్క కురూపి మానస పుత్రుడా రమ్ము! నా కుటీరములో నీకు కూడ స్థానమున్నది.

-- నేను శూరవీరుడను.
నిన్ను స్వీకరించుటకు ముఖము దాచుకొనను."

-- నీవు నా సాహసము పరీక్షించుటకు వచ్చితివి. నేను తయారుగ ఉన్నాను. చూడు! సాహస పూర్వకముగా నిన్ను స్వీకరించుటకు హృదయము తెరచి, నిలుచుంటిని!".

ఈ విధముగా ఆ కష్టములను ఆహ్వానించండి!

శ్రీ జాగ్రత్త! ఈ ప్రపంచము చెడ్డది, దుష్టమైనది, పాపి, దుఃఖమయము అని చెప్పవద్దు. ఇది భగవంతుని పుణ్యోద్యాన కృతి.

-- దీని అణువు అణువు నందు ఆయన నైపుణ్యము నిండెను కనుక ఎప్పటికీ చెడుగా తయారవదు.

❋ సృష్టిని నిందించుట దాని కర్తను ఆక్షేపించుటే యగును.

"ఈ పాత్ర చాలా చెడ్డగా తయారయ్యెను" అనగా దీని అర్థము కుమ్మరిని అసమర్థునిగా చెప్పుటయే.



ప్రపంచము దుఃఖమయము అని మీరు చెప్పుచు, అతని ప్రతిష్ఠకు భంగము కలిగించునంతటి పనికిరాని వారు కాదు.


మీ తండ్రి ఈశ్వరుని పుణ్యభూమిలో దుఃఖము యొక్క ఒక్క అణువు కూడా వుండదు.

❋ మన అజ్ఞానమే మన యొక్క దుఃఖము.

రండి, మనలోపల నున్న సమస్తమైన చెడు ఆలోచనలు, దుర్గుణములను కడిగి అంతఃకరణను పవిత్రము చేసుకుందాము.

దీని వలన దుఃఖ నివృత్తి చేసుకొని
పరమ పదము పొందెదము.

❋❋❋



# మన ప్రపంచ నిర్మాతలము మనమే

ప్రపంచము ప్రాణములేని వస్తువు అని ఒక దార్శనికుని అభిప్రాయము.

- దీనిని మనము ఎట్లు తయారు చేసెదమో, అది అట్లే యగును.

  జీవుడే చైతన్యము మరియు కర్త.

  ప్రపంచము పదార్థము. జడమైనది.

- చైతన్యుడైన కర్తకు జడపదార్థమును తన కోరిక, అవసరములకు తగినట్లుగా ఉపయోగించుకొను యోగ్యత కలదు.

- కుమ్మరి తన ఎదుట నుంచిన మట్టి నుండి పాత్ర లేదా దీపమును తయారు చేయవచ్చును

-- కంసాలి తన ఎదుటనున్న బంగారమును కోరుకున్న ఆభరణముగా తయారు చేసుకొనవచ్చును.

-- దర్జీ యొక్క చేతిలో సూది, బట్ట రెండూ ఉన్నవి. వాటితో అతడు కోరుకున్న రీతిగా చొక్కా లేదా పైజమా తయారు చేయవచ్చును.

-- సరిగ్గా ప్రపంచములో ఇదే విధంగా మన ఎదుట సత్త్వము, రజస్సు, తమస్సు అనెడు మూడు గుణముల కలయిక ఉన్నది. ఎన్నుకొనువాడు తన ఇష్టానుసారము దాని నుండి ఏ వస్తువునైనా ఎన్నుకొనవచ్చును



తోటలో బురద, దుర్గంధము, పూల సుగంధము ఉన్నవి.

పురుగులు బురదలో చొచ్చుకొనిపోవును.

ఈగలు దుర్గంధమును వెదకి బయటకు తీయును.

తుమ్మెదలు సుగంధము కలిగిన పూలపై చేరును.

- ప్రతి వారికి తాము కోరుకున్న వస్తువు లభించును.

గబ్బిలము, గుడ్లగూబలకు రాత్రి కూడా ప్రకాశము లభించును.

తేనెటీగలకు గడ్డి మధ్య తీపిదనము లభించును.

పాముకి మంచుబిందువులో కూడ విషవృద్ధి కలిగించు పదార్థం ప్రాప్తించును.

త్రిగుణములు కలిగిన ప్రకృతిలో 3 విధములైన వస్తువులు ఉన్నవి. ఈ దుకాణములో పులుపు, తీపి, ఉప్పు అనే 3 రకములైనవి కొనవచ్చును. ఖరీదు చేయువాడు తన మనస్సునకు ఇష్టమైన సామాను కొనుక్కొని తీసుకొనిపోవును.

- ఈ కోశాగారములో ఎటువంటి వస్తువునకు లోటులేదు. ప్రతి వస్తువు గోదాములో నింపబడివున్నది.

తల్లి ఆరు రుచులు కలిగిన పదార్థములు తయారుచేయును. పిల్లవాడు తన రుచిని అనుసరించి వాటిని సంతోషముగా తినును.

- త్రిగుణములు కలిగిన ప్రకృతికి రెండు దిశలు ఉన్నవి.

  ఒకటి మంచి, రెండవది చెడు.

  ఒకటి నలుపు, రెండవది తెలుపు.

  ఒకటి ధర్మము, రెండవది అధర్మము.

ఒకటి సుఖము, రెండవది దుఃఖము.

❀ వీటిని ఎన్నుకొనుటలో మనకు పూర్తి స్వాతంత్ర్యము ఉన్నది.

ప్రపంచము యొక్క అసలైన స్థితి ఏమిటి అన్నది మొదటనే చెప్పబడినదికాని అది ఒక తత్త్వవేత్త యొక్క వ్యాఖ్య మాత్రమే.

❀ వాస్తవానికి ప్రతి వ్యక్తికి తనకంటూ ఒక ప్రత్యేక ప్రపంచము ఉన్నది.

ఒక వ్యక్తి దొంగ అయినచో అతని మానసిక ఆకర్షణ వలన చాలా మంది దొంగలతో మైత్రి కలుగును. జైలులో, సమాజములో, ఇంటిలో, అంతటా అతనికి దొంగతనము యొక్క చర్చ లభించును. ఇంటిలోనివారు అతనితో దొంగతనము గురించి మాట్లాడెదరు.

తల్లి చెడు చెప్పినచో, భార్య మంచి చెప్పును. ఒకరు దొంగ తనము సమర్థించినచో, మరొకరు దానికి విరోధి.

ఇంటి బయట పరిచితులు కలిసినపుడు అతని వృత్తి అయిన దొంగతనము గురించి మంచి, చెడుల సంభాషణ జరుగును. తన అనుచరులైన దొంగలతో కలిసిన అదే దొంగతనము గురించి మాట్లాడెదరు. జైలులో కూడ దొంగలు సవతి సోదరులవలె కలిసి కూర్చొని తమ ప్రియమైన విషయములు కలిసిపోయి మాట్లాడెదరు.

ఈ విధముగా ఆ దొంగకు ఈ ప్రపంచమంతా ఉన్నతమైన దొంగతనము అనే విషయముపై నాట్యము చేయుచు కనపడును.

అంతేకాక అతనికి దొంగతనమే గొప్పపనిగా కనపడును. మిగిలిన విషయముల వైపు అతని ధ్యానము తక్కువగా ఉండును.



అనగా మిగిలిన పనులను ఉపేక్షించును.

ఇదే విధముగా వ్యభిచారి అయిన వ్యక్తి దృష్టిలో స్త్రీలందరూ వేశ్యలు, వ్యభిచారిణులు, చెడునడత కలవారుగా కనిపించెదరు. ఆ విధమైన పుస్తకములు, చిత్రములు అతని వద్ద ప్రోగుచేయబడును. స్నేహితులు, సహచరులు ఆ విధమైన వారే లభింతురు. అతని బుద్ధిలో ఆ కోరికలకు సంబంధించినవే మెదలు చుండును.

మత్తు పదార్థములు సేవించువారు తమ స్వభావమును అనుసరించి స్నేహితులను కూడగట్టుకొని మరొక ప్రపంచమును తయారు చేయుదురు.

❀ ఒకే వ్యక్తి చాలా మంది ప్రజలకు చాలా రకాలుగ కనిపించును.

తల్లి ప్రేమ పొందువానిగా,
తండ్రి ఆజ్ఞను అనుసరించు పుత్రునిగా,
గురువుకు యోగ్యుడైన శిష్యునిగా,
స్నేహితుని ఉల్లాసపూరితమైన అనుచరుడుగా,
భార్యకు ప్రాణవల్లభునిగా,
పుత్రునికి తండ్రిగా,
శత్రువుకు వధించుటకు యోగ్యునిగా,
గుర్రమునకు స్వారీ చేయువానిగా,
పెంపుడు చిలుకకు తనను ఖైదులో ఉంచు జైలరుగా కన్పించును.

నల్లులు, ఈగలు అతనిని రుచి గల రక్తము ఉత్పత్తి చేసే చోటుగా అనుకొనును.

ఒకవేళ ఈ మొత్తము సంబంధీకుల తల్లి, తండ్రి, గురువు, మిత్రుడు, భార్య, పుత్రుడు, శత్రువు, దుకాణాదారుడు, నౌకరు, గుర్రము, చిలుక, చిన్న ఈగ, నల్లి మొదలైనవాని మానసిక భావనల చిత్రములు మీకు చూపించిన, అవి ఒకదానినొకటి కలవని భావనలై ఉండుటను మీరు చూచెదరు.

- వీనిలో ఏ ఒక్క భావన కూడా ఆ వ్యక్తి యొక్క అసలైన పూర్తి రూపము ప్రకటించునదిగా లేదు. ఎవరికి అతని వలన ఎంత మరియు ఎటువంటి పని ఉండునో, వారు అతని గురించి ఆ విధముగానే ఊహించును.

- తమాషా ఏమనగా, మనిషి స్వయముగా కూడా తన గురించి అదే విధమైన కల్పన చేసుకొనును.

నేను వేశ్యను, లక్షాధికారిని, వృద్ధుడను, పుత్రహీనను, కురూపిని, గౌరవించదగినవాడిని, దుఃఖితుడను, చెడు నడతగలవారి మధ్య ఉన్నాను మొదలైన నానావిధములైన కల్పనలు చేయును.

ఆ కల్పనాలోకములో జీవితమంతా గడుపుచుండును.

- ఇతరులు ఏ విధంగా అతని గురించి తమ ఉద్దేశ్య ప్రకారము కల్పన చేయుదురో, అదే విధంగా మనస్సు కూడా తన గురించి ఇంద్రియముల అనుభూతిని ఆధారము చేసుకొని తనకు సంబంధించి కుంటి, పనికిరాని ఆలోచన చేయును.

ఆ కల్పనలో ప్రజలు మత్తులో మునిగిన వానివలె కొట్టుకొందురు.



"నేను ఏమిటి" అనే ఈ మర్మమును ఒకవేళ ఏ దినమైనా అర్థము చేసుకొనినచో తన పట్ల, తనకు కలిగిన దోషపూరితమైన ఆలోచన ఏ విధముగా ఏర్పరచుకొన్నాడో అర్థమగును.

- ప్రజలు ఈ విధముగా తమ తమ భావుకతాపూర్ణమైన మనసుతో గుర్రముల పైకెక్కి సత్యమునకు చాలా ఎత్తుగా ఆకాశములో ఎగురుచుందురు.

అదే మత్తులో ఈ మానసిక మద్య పదార్థమును సేవించిన కొందరు ఎదుటనున్న గోడను నిందించుచూ తమ తల కొట్టుకొందురు.

మరికొందరు కుక్కను తమ బాహువులలో ఉంచుకొని ప్రియురాలిని చూచిన ఆనందమును పొందెదరు.

- మనము అజ్ఞానమనే మత్తులో నిద్రించుచున్నాము.

ఎవరికో భవనముల కలవచ్చును. కొందరు భయంకరమైన దుఃస్వప్నము చూచి భయభీతులు అగుదురు. ఎవరో పేకమేడలు కట్టుకొనును. మరొకనికి వివాహము జరుగుచుండును. ఎవరో పిచ్చివాడు ధనవంతునిగా లేక చక్రవర్తిగా డంబములు పలుకుచుండును.

ఈ పాత్రలన్నీ తమ పద్ధతిలో ఊహించు విచిత్ర మూర్తులు. అవి తమను తెలివిగలవానిగా చెప్పుకొనును.

మీరు ఎప్పుడైనా పిచ్చాసుపత్రికి వెళ్ళి అక్కడ బంధించబడిన పిచ్చివారి మాటలు వినినచో, వాటిని చాలా తేలికగా ప్రపంచములో ఉండు ప్రజల స్వప్నములతో పోల్చవచ్చును. అవి వారు ప్రపంచము గురించి నిద్రించు సమయములలో ఊహించుకొనుచుందురు.

మనుష్యులు నానారకములైన దుఃఖములలో ఏడ్చుచూ, నానా విధములైన సుఖములను ఊహించుట మనము చూచెదము.

## ఈ ప్రపంచము ఒక దర్పణము మాత్రమే!

ప్రపంచము చాలా చెడ్డది, రోజులు చాలా చెడ్డవి, నమ్మకమైన యుగము గడచినది, నలువైపులా అపనమ్మకము, అవిశ్వాసము వ్యాపించినది, ప్రజలందరూ మోసగాళ్ళు, ధర్మము భూమి నుండి వెడలి పోయినది అని ఇటువంటి మాటలు ఏ మనిషి మాటిమాటికి వల్లించునో, అతడు స్వయముగా మోసగాడు, అవిశ్వాసము కలవాడని గ్రహించవలెను.

అతడు కోరిన వస్తువులు అతని చుట్టూ ప్రోగుచేయబడి యుండిన, వాని సహాయముతో సరియైన కల్పనా చిత్రము అతని మనస్సులో ముద్రింపబడును.

ఏ వ్యక్తి అయినా ప్రపంచములో కొంచెము కూడా పనిలేదు, నిరుద్యోగము ప్రబలినది, ఉద్యోగ వృత్తి లేకుండా పోయెను, మంచి పనులు దొరుకుట లేదు అనినచో, అయోగ్యత అతని ముఖముపై స్పష్టముగా ఉన్నదని, ఎక్కడికి వెళ్ళినా అక్కడి దర్పణములో అతని ముఖమే కనుపించునని అర్థము చేసుకొనవలెను.

- ఎవరికి ప్రపంచము స్వార్థము, కపటము, అహంకారము, దుఃఖము, కలుషితము, దుర్గుణము, అసహ్యముగా కనబడునో, అతని ఆంతర్యములోనే ఈ గుణములు కలవని అర్థము చేసుకొనవలెను.



- ప్రపంచము పొడవు, వెడల్పులు గల స్ఫటికాకృతిలో గల గాజు వలె మెరియుచున్న ఒక దర్పణము.
- ఇందులో తమ ముఖము ఉన్నదున్నట్లుగా కనబడును.
- ఏ వ్యక్తి ఎటువంటివాడో, అతని కొరకు త్రిగుణాత్మకమైన సృష్టిలో నుండి అదే విధమైన తత్త్వము బయటపడి ఎదుటకు వచ్చును.
- క్రోధము కలవానికి ఎవరో ఒకరు కలహించేవారు దొరుకుదురు.
- అసహ్యపడు వానికి ఏదో అసహ్యకరమైన వస్తువు లభించును.
- అన్యాయము చేయు మనుష్యునకు అందరూ చాలా కఠినమైన, అసభ్యమైన మరియు దండనార్హులుగా కనిపించెదరు.
- మనిషి తన మనో భావనలను ఇతరులపై నెట్టుట, తనకున్న భావనలను ఎదుట వారికి ఉన్నట్లు ఊహించుట జరుగును.

సాధ్వులు కాని స్త్రీల దగ్గర సాధువులు ఉండుట జరుగదు.
విద్యాభ్యాసము చేయువారికి మంచి జ్ఞానము లభించుట.
జిజ్ఞాసువుల జ్ఞానమనే దాహము తీరుట జరుగును.

సత్యయుగము నాటి ఆత్మలు ప్రతియుగంలో ఉండుటయే కాక వాని దగ్గర ఎల్లప్పుడు సత్యయుగము విరాజిల్లుచునే ఉండును.

ప్రపంచము పాలచే కడగబడినది అనికాక మీ యొక్క దృష్టి దోషము వలన దానిని చెడుగా తలంచుచున్నారు అని మేము ఈ విధముగా చెప్పుటకు తాత్పర్యము. వెనుక చెప్పబడిన పంక్తులలో ప్రపంచము త్రిగుణాత్మకమైనదని మాటి మాటికి వల్లించబడినది.

ప్రతి వస్తువు మూడు గుణములచే తయారైనది.

దానిలో తమకంటే తక్కువ తరగతివారు, తమతో సమానమైన తరగతి వారు, తమ కంటే పై తరగతి వారు ఉందురు.

సత్త్వగుణము కలిగిన విద్యార్థులు మీకంటే పై తరగతి వారు.
రజోగుణము కలవారు మీతో సమానమైన తరగతిలో ఉన్నవారు.
తమోగుణము వారు వెనుకబడిన తరగతి వారు.

దోపిడి చేసే వానికంటె దొంగలో ఉదారత యొక్క అంశము ఎక్కువ. అతనికంటె బ్రాహ్మణుడు, అతనికంటె సాధువు గొప్పవాడు.

దోపిడి చేయువాని కంటె సాధువు చాలా గొప్పవాడు.

✧ కాని సాధువు కంటే దోపిడి చేయువాడు ఎంత తక్కువో, ముక్తినొందిన ఆత్మల కంటె సాధువు అంత తక్కువవాడు.

దోపిడి చేయువాడు అందరికంటె హీనమైనవాడు. కాని అతడు సర్పముకంటే ఉన్నతుడు. సర్పము తన ఆడు సర్పముపట్ల మాత్రమే ఉదారతను చూపును. దోపిడి దొంగ తన కుటుంబములోని అందరిపట్ల ఉదారతను చూపును.

✧ దొంగ తన పరిచయము కలవారి దగ్గర దొంగతనము చేయడు.

-- బ్రాహ్మణుడు తన జాతి వారికి శుభం జరుగవలెనని తలంపుతో ఉండును.

-- సాధువు మానవ మాత్రులందరి పట్ల ఉదారతను చూపును.

-- జీవన్ముక్తులకు మనిషి లేదా చీమ మధ్య కొంచెము కూడా భేదము కనబడదు. అతడు సర్వత్రా ఒకే ఆత్మను వీక్షించును.



*దీని తాత్పర్యమేమనగా,*

పరమపదం పొందుటకు ముందు ప్రతి ప్రాణి అసంపూర్ణమైనదే. వానిలో నీచ స్వభావము ఎంతో కొంత ఉండును.

❀ ఏ రోజైతే మొత్తము నీచత్వము సమాప్తమగునో, ఆ రోజు ఉన్నత శిఖరము చేరుకొని అంతిమ లక్ష్యాన్ని పొందగలుగును.

❀ సృష్టిలో ప్రతి ప్రాణి ఈ రోజున ప్రస్తుత స్వరూపంలో అసంపూర్ణమైనది.

❀ మొత్తం మీద దోషము కంటే మంచి ఎక్కువనుటలో సందేహము లేదు.

-- అధర్మము కంటే ధర్మము ఎక్కువగా ఉన్నదనుటలో సందేహము లేదు.

-- చీకటి చాలా ఉన్నది,
కాని వెలుతురు ఇంకా ఎక్కువగా ఉన్నది.

-- ప్రపంచములో ఉండువారు చాలా మంది హీనమైన స్వభావము కలవారు కాని, వారి కంటే మంచి స్వభావము కలవారు ఎక్కువగా ఉన్నారు.

శ్రీ మనము ఆ మంచి మీదే దృష్టిని ఉంచవలెను.
మంచి నుండి ఆనందము పొందవలెను.
మంచిని పెంచవలెను.

పగలు మనము మేల్కొనెదము. వెలుతురులో పనిచేసెదము. వెలుతురులో ఉండుటకు ఇష్టపడెదము. రాత్రి చీకటి రాగానే

కండ్లు మూసుకొని నిద్రించెదము. ఎవరైనా రాత్రి వేళ పని చేయవలె నన్న దీపము వెలిగించుకొందురు.

ఈ వెలుతురులో పనిచేయుట, చీకటిలో నిద్రించుట మొద లైన ప్రవృత్తులు ప్రపంచము పట్ల మనము ఏ విధముగా వ్యవహరించ వలెనో నేర్పును.

❀ ఏ మనిషిలో ఏ సద్గుణము ఉన్నదో, దానిని వెదకి వానితో సంబంధము ఏర్పరుచుకొనుము.
ఆ గుణముతో ఆనందించి, దానిని ప్రోత్సహించుము.

-- వాని దోషము చూడుము. కాని దానిలో చిక్కుకొనవద్దు.
ఆ దోషము విషయములో రాత్రివలె కండ్లు మూసుకొనుము.

ప్రపంచము నలుపు, తెలుపు రెండు దిక్కుల సమన్వయమని మహర్షి దత్తాత్రేయుని కథ తెలుపును. అప్పటి వరకు విచారముతో దుఃఖించిన దత్తాత్రేయులు, నలుపు (అజ్ఞానము) నుండి దృష్టి మరల్చి తెలుపుపై దృష్టి నుంచగా వారికి అన్ని జీవులు గౌరవముగా, ఉపదేశించు వారి వలె పవిత్రముగా కనబడెను.

❀ దత్తాత్రేయులు తయారు చేసుకొనిన 24 మంది గురువులలో కుక్క, పిల్లి, నక్క, సాలీడు, ఈగ, గ్రద్ద, కాకి మొదలైన జీవులు కూడ కలవు.

-- ఏ ప్రాణి అసహ్యకరమైనది కాదని ఆయనకు అర్థమయ్యెను.

❀ అందరిలో గొప్పదైన ఆత్మ ఉన్నదని, అది తన ఉన్నతికై ముందుకు పోవుచుండునని ఎప్పుడైతే మన దృష్టి ఈ గుణములను స్వీకరించునదిగా తయారగునో, అప్పుడు ప్రపంచము తన స్వరూపమును మార్చుకొనును.



-- దోషమున్న స్థానములో సుగుణము, చెడు స్థానమున మంచి, దుఃఖమున్న స్థానములో సుఖము వచ్చును.
చాలా చెడ్డ ప్రపంచము చాలా మంచిదిగా తయారగును.

మర్రి విత్తనములో మహావృక్షము దాగి ఉన్నది.

దాగుడు మూతల ఆటలో దొంగ అజాగ్రత్త వలన దొరుకును.

ఇంద్రజాలికుడు ఒక కర్రను ఉంచుకొనును. దానిలో ఒకవైపు త్రాడు పచ్చగా, రెండవవైపు నీలముగా ఉండును. ఒక వైపు రంధ్రములో త్రాడు లాగిన ఎడల పచ్చగా బయటకు వచ్చును. దానినే మరొక వైపు లాగినప్పుడు నీలముగా ఉండును. త్రాడు ఏ విధముగా రంగు మార్చబడినది అని ప్రజలు ఆశ్చర్యము పొందెదరు.

కాని ఆ కర్ర యొక్క లోపలి భాగములో ముందే చేసిన ఏర్పాటు వలన ఈ మార్పు జరుగుచుండును.

## దృష్టికోణము మారినచో ఈ ప్రపంచము మారును

❀ ప్రపంచము కొందరికి చెడుగా, కొందరికి మంచిగా నుండుటకు మన దృష్టి లోపలనున్న చిక్కుయే కారణము.

-- మనము మన దృష్టిని మార్చుకొనుటయే ఈ చిక్కును పరిష్కరించుకొను రహస్యము.

శ్రీ మన పూర్వపు ఊహల వలను పెరికి విసరివేయవలయును.

-- వివిధములైన చిక్కులు నిండిన వలలు మన బుద్ధిలో వేయబడినవి. వానిని పెరికి ఒక మూల వేయవద్దు.

మీ మూడవ నేత్రము అనగా జ్ఞాన నేత్రమును తెరచి ఆ పాత ప్రపంచమును నష్టపరచుము.

ీ ప్రస్తుత కలియుగము ప్రళయపు పొరలలో పడిపోయినది అనుకొని సత్యయుగమును మీ మనోలోకములో స్వయముగ రచించుము.

మీరు ప్రపంచము నందలి చీకటి అనగా తమోగుణమును చూచుట ఆపి వేసి, ప్రకాశమును అనగా సత్త్వగుణమును చూడుడు.

-- అప్పుడు ఈ ప్రపంచము గౌరవపూర్ణముగా కనబడుటయేకాక, ఏదో ఒక రోజు స్వర్గముగా తయారగుట మనము చూచెదము.

నిన్న మీ పుత్రుడు మీ ఆజ్ఞను ధిక్కరించువానిగా, భార్య కఠినాత్మురాలిగా, సోదరుడు ప్రాణము తీయు ప్రయత్నములో నున్నట్లు, స్నేహితుడు కపటిగా ఉండును.

మీరు దృష్టిని మార్చుకొనిన వెంటనే వారు మారెదరు.

**కారణమేమనగా,**

మీకు ఎంత విరోధము కనబడునో, వాస్తవముగా అందులో 100 వ భాగము మాత్రమే అభిప్రాయభేదముండును.

మిగిలినది కల్పన అనెడి రంగు పూసి పూసి పెంచబడును.

మీ పుత్రుడు ఏదైనా వేరే కారణము వలన తమరు చెప్పినది అంగీకరించకపోవచ్చును. అతడు నన్ను అవమానించుచున్నాడని మీరు



అనుకొందురు. అవమానమనే ఆలోచన రాగానే కోపము వచ్చును.

శ్రీ కోపములో మనలో నిద్రించిన మనోవికారాలు మేల్కొనును.

-- అవి మేలుకొనిన వెంటనే ఒక భయంకర తామసికమైన మానసిక చిత్రము తయారగును.

ఉదాహరణకు మనసులో భయము ఉత్పన్నమవగానే పొదలో నుండి ఒక పెద్ద పెద్ద దంతములుగల, ఎర్రని కన్నులుగల, నల్లని భయంకరమైన భూతము ఉత్పన్నమగును.

అదే విధముగా క్రోధము కారణముగా మేల్కొనిన మనోవికారముల యొక్క రాక్షస మానసిక చిత్రము, పుత్రుని దేహములో నుండి పొదలోని భూతమువలె బయల్పడును.

తెలిసి తెలిసి తండ్రి ఆజ్ఞను ధిక్కరించవలెనని ఏ పుత్రుడూ అనుకొనడు, కోరుకొనడు. కానీ తండ్రి కోపముతో గర్జిస్తూ, అసహ్యించుకొనుచు, దండించుటకు సంసిద్ధుడగుట చూచి, తన దురదృష్టమునకు పుత్రుడు కన్నీరు కార్చును.

"నేను నిర్దోషిని. ఆటలకు వెళ్ళుట యందు దృష్టి ఉంచి తండ్రికి గ్లాసులో నీరు ఇచ్చుట మరచిపోతిని లేదా ఉపేక్షించితిని. ఇంత చిన్న విషయమునకు ఇంత క్రోధము చూపుట, హద్దులు పెట్టుట, దండించుట అనుచితము" అని పుత్రుడు ఆలోచించును.

అనుచితమని ఆలోచించునప్పుడు కుమారునికి క్రోధము వచ్చును. అతడు కూడా అదే విధముగా తన మనో వికారము వలన ఉత్తేజితుడై తండ్రి యొక్క సరళ హృదయములో దుష్టత్వము,

మూర్ఖత్వము, క్రూరత్వము ఇంకా ఎన్నో దుర్గుణములను ఆరోపించును. అప్పుడు అది కూడా అదే విధమైన భూతమును ఉత్పత్తి చేయును. ఇద్దరిలో కఠినత్వము పెరుగును.

ఆ మనోభూతములు తమలో తాము కలహించుకొని నువ్వు గింజను మహావృక్షము వలె తయారుచేయును. కల్పనా భూతము చిన్న దోషమును పెద్ద పర్వతము వలె తయారుచేయును.

దాని వలన ఒకరికొకరు పరమ శత్రువులు, ప్రాణము తీయువారుగా తయారగుదురు.

ఇద్దరు విరోధుల మధ్య సయోధ్యత కుదర్చవలసిన సందర్భమున మా అనుభవములోనికి వచ్చిన విషయాలు అనేకము ఉన్నవి.

ఇద్దరు శత్రువులను మిత్రులుగా చేయవలసి వచ్చెను. ఇద్దరి మధ్య విరోధము ఎందుకు ప్రారంభమైనదని విచారించగా, వాస్తవముగా కారణము స్వల్పమైనది. కాని దాని వెనుక తమ తమ కల్పనలు పెంచుకొనిరి. మాట యొక్క పట్టింపు పెరిగినది.

ఒకవేళ ఒకరినొకరు అర్థము చేసుకొనుటకు ప్రయత్నము చేసిన, ఇద్దరు తమ తమ భావములు ప్రకటించి, ఒకరు మరొకరి కోరిక, స్వభావము, మనసు యొక్క ఉదారతను తెలుసుకొనిన వారిద్దరి మధ్య ఉన్న ఒత్తిడి, కలహము 99 వంతులు తగ్గిపోయి ఒక్క భాగము మాత్రమే ఉండును.

క్లేశము, కలహము యొక్క నిజమైన కారణం చాలా తక్కువ.

మిరపకారము చాలా తీక్షణంగా ఉండును. దానిని సహించలేము. కాని స్వల్పముగా ఉన్నచో, అది రుచికరముగా ఉండును.



నీచమైన యోనుల నుండి ఉద్ధరింపబడి మనుష్యజాతి రూపములో తల్లి గర్భము నుండి క్రొత్తగా వచ్చిన బాలుడు చాలా అసంపూర్ణుడు. ఇతనిలో మానవ సమాజమునకు అనుకూలమైన అన్ని అర్హతలు ఆరంభములో ఉండవు.

ఇతడు పగలు నిద్రించును. రాత్రియందు మేల్కొనును. బట్టలపై మల మూత్రములు విసర్జించును. ఆకలి అన్న సాధారణ అవసరము పూర్తి చేసుకొనుటకు ఇల్లు మారు మ్రోగునట్లు ఏడ్పు, కేకలు వేయును. దీని వలన గందరగోళము తప్పక తయారగును. క్రొత్తగా జన్మించిన శిశువు ఉన్న ఇల్లు ఈ గందరగోళములతో నిండి ఉండును. తండ్రి, తల్లి, సోదరుడు, సోదరి ఈ నవజాత శిశువుల ఏడ్పులకు భయపడి ఇల్లు వదలి వేయుదురా?

ఉదార హృదయములకు ఈ గందరగోళం ఒక మంచి మనోరంజన సాధనము మరియు రోజు గడుపుటకు సహాయకారి కూడా.

### సమాజమునకు మీ ప్రేమను పంచండి

- ఆత్మ వికాసము కొరకు, ఇతరుల అభివృద్ధికి ప్రయత్నము చేయుట ప్రతి ఉన్నతమైన ఆత్మ యొక్క కర్తవ్యము.
- పడిపోయిన వారిని లేపి, ముందుకు సాగుటకు ప్రోత్సహించవలెను.
- సమాజములో ఉన్న తమోగుణము గురించి భయపడు అవసరము లేదు.

-- వారి ఉపద్రవములను సరిచేయుచు, తనను దృఢముగా చేసుకొనుట ఆత్మోన్నతి కోరు ఆత్మ యొక్క కర్తవ్యము.

❁ దుష్టత్వము పెరగనీయకుండుట, మనిషిలో పాశవిక లక్షణాలు కలియకుండ ప్రయత్నము చేయుచుండుట అవసరము.

పాలు చెడిపోకుండుటకు తెలివిగల అంగడివాడు ఈగల నుండి పాలను రక్షించును. అదే విధంగా సమాజంలోని పాపప్రవృత్తులు పెరగనీయకుండ వుండవలెనని కర్మ కౌశలము చెప్పుచున్నది.

❁ ఈ వ్యతిరేక కర్మ చేయుటకు చాలా తెలివితేటలు అవసరము.
ఈ మార్గమున నడుచుట కత్తి అంచువలె పదునైనది.
నిజముగా ఇదే యోగమనబడును.

చెడు తలపులతో నిండియున్న ఈ ప్రపంచములో
మీ కర్తవ్యము ఏమై ఉండవలెను?

ఈ ప్రశ్నకు సమాధానము సూర్య భగవానుడు మనకు ఇచ్చుచున్నాడు.

✧ ఆయన ప్రకాశమును వెదజల్లును, చీకటి దాని అంతట అదే పారిపోవును.

-- మేఘములు వర్షించిన గ్రీష్మ తాపము దాని అంతట అదే చల్లబడి పోవును.
భోజనము చేసిన ఎడల ఆకలి తీరిపోవును.
ఆరోగ్య నియమములు పాటించిన బలహీనత దూరమగును.
జ్ఞానము పొందిన ఎడల అజ్ఞానము నిష్క్రమించును.



❁ ప్రపంచములోని చెడును తొలగించుట కొరకు
మంచిని ప్రసరింప చేయుటయే సరియైన మార్గము.

అధర్మము పోగొట్టుటకు ధర్మ ప్రచారము చేయవలెను.

❁ ప్రజల మనస్సులలో ఆరోగ్య నియమాల గొప్పతనము హత్తుకొనునట్టు చేయుటే రోగనివారణకు నిజమైన ఉపాయము.

-- జబ్బు చేసినపుడు మందు ఇచ్చుట సరియైనదే. కాని సమాజంలో రోగం లేకుండా చేయుటలో వైద్యశాల అసమర్థురాలైనది.

నేరస్థులను శిక్షించు దండనీతి అనునది వైద్యశాలల పనిని నెరవేర్చును. అది తాత్కాలిక అవసరాలకు పరిచర్య చేయును.

❁ కాని మూల కారణములను నిరోధించుట దండనీతి ద్వారా సాధ్యపడదు.

శస్త్రచికిత్స చేయుట అనునది వైద్యుడి యొక్క ఒకే ఒక సాధనమైన అతడు కసాయిగా చెప్పబడును. గాయమును మాన్పు వైద్యుడు గొప్పవాడు. గాయములోని చీముని తీయుట కొరకు కోసిన, దాని వలన గాయము మరింత పెరిగి ఆ చికిత్స అనెడి మూర్ఖత్వము వలన లోతుగా ఉన్న ఎముక కుళ్ళి, రోగిక ప్రాణాపాయము కలుగునట్లు చేసిన ఆ వైద్యము వలన ఏమి ప్రయోజనం?

మీరు సరళమైన మార్గమును ఎంచుకొనుడు.

ప్రతీ విషయములో కలహించుట మొదలైన కుళ్ళు ఆలోచనలు వదలి, దానము, స్నేహము మొదలైన బాగుచేయు మార్గమును అవలంబింపుము.

"ప్రేమ నిండిన మాట కఠినమైన దెబ్బకంటే శ్రేష్ఠమైనది' అని ఒక ఆచార్యులు చెప్పిరి.

ప్రతి మనిషి తనలో ఎంతో కొంత సాత్వికతను కలిగివుండును. మీరు మీ సాత్వికతను స్పృశించి వానిలోని సుషుప్తిని వదిలించి చైతన్యమును జాగృతం చేయండి.

ఏ వ్యక్తిలో ఎన్ని సత్వగుణ అంశములున్నవో వాటిని అర్థము చేసుకుని, అవి పెరుగుటకు ప్రయత్నము చెయ్యండి.

చీకటిలో కొట్టుకొనక ప్రకాశమును వ్యాపింపజేయండి.

అధర్మము పెరుగుట చూసి నిరాశపడక ధర్మ ప్రచారమునకు ప్రయత్నము చెయ్యండి.

✧ మంచిని పెంచుటయే చెడును పోగొట్టుటకు ఒక మంచి పద్ధతి.

అప్పుడు సీసాలో నుండి గాలిని పోగొట్టి నీరు నింపు విధముగా మీరు కోరుకున్నది జరుగును. సీసాలోని గాలిని పోగొట్టి దాని స్థానములో ఏమీ నింపక పోయినచో మీ ప్రయత్నము వ్యర్థమగును. ఒకసారి గాలి వెడల గొట్టినా, మరల వచ్చి చేరుచుండును.

ఏదో కారణము వలన మీ బండి గుంటలో పడినది. మీ బండిని ఆ గుంటలో ఉంచుటకు ఇష్టపడకపోయినచో, దానిని లాగి ముందుకు పోవునట్లు చేసినచో మీ కోరిక పూర్తియగును.

మీరు బండిని గుంటలో నుండి తొలగించుట కోరుకొని, దానిని ముందుకు లాగుటకు ఇష్టపడకపోయినచో, కొన్ని క్షణములు చక్రములు పైకి లేపి, మీరు కొంత సేపు సంతోషించవచ్చును.

కాని దాని వలన మీ కోరిక నెరవేరదు. ఆ చక్రములను మీరు వదిలిన వెంటనే మరల అది ఆ గుంటలో పడిపోవును.

✾ ప్రపంచములోని దోషములు పోగొట్టవలెనన్న మీరు వాటి వ్యతిరేక గుణములు వ్యాపింప చేయవలెను.

శ్రీ మీరు మురికిని ప్రోగుచేయు పనిని ఎందుకు ఇష్టపడెదరు? ఆ పని ఇతరులకు వదలి మీరు అత్తరు సువాసనలు వెదజల్లెడి పనిని తీసుకొనండి.

సమాజంలో చనిపోయిన పశువుల చర్మము చీల్చుట కూడా అవసరమే.

శ్రీ కాని మీరు ప్రొఫెసర్‌గా తయారగుటకు ఇష్టపడండి.

-- నేను చర్మమును చీల్చకపోయినచో ఆ పని ఎవరు చేయుదురు అని ఆలోచించవద్దు.

-- ప్రకృతి యొక్క సామ్రాజ్యములో ఆ రకమైన పనిని చేయుటకు అనేక ప్రాణులు ఉన్నవని విశ్వాసముంచండి.

అపరాధులకు దండన విధించుటకు స్వాభావికముగా అవసరము కంటే ఎక్కువ మంది కలరు.

శ్రీ బాలుడు ఎవరినైనా విసిగించిన అతని చెంప మీద దెబ్బ కొట్టగలవారు కలరు కాని, వాడికి ఉచితముగా పాలు, బట్టలు ఇవ్వగలవారు ఎక్కడ లభించెదరు?

మీరు దెబ్బ కొట్టు పనిని ఇతరులను చెయ్యనివ్వండి.

దెబ్బకు జవాబు సుష్టుతో ఇచ్చుటలో ప్రకృతి చాలా నేర్పరి.

ॐ బాలునికి పాలు ఇచ్చి, చలిలో చిక్కుకొన్న అతనిని చలి నుండి రక్షించు తల్లి యొక్క పవిత్ర స్థానము మీరు తీసుకొనండి.

ॐ మీకు లభించిన తత్త్వ జ్ఞానమును పండితుడు, ఆచార్యునివలె, పాఠశాలలోని చిన్న చిన్న విద్యార్థులకు బోధించినట్లు పంచి పెట్టండి.

ప్రజలు మీకు దుఃఖములు కలిగించుట, తిరస్కరించుట, మీ గొప్పతనము అర్థము చేసుకొనకుండుట, మిమ్ములను మూర్ఖులుగా లెక్కించుట మరియు విరోధులుగా మారి మార్గములో అకారణముగా బాధలు కలిగించుట జరుగవచ్చును.

కాని వాని గురించి కొంచెము కూడ చింతించుట. విచలితుడు అగుట వద్దు. ఎందువలన అనగా, వారి సంఖ్య అక్షరాలా చాలా తక్కువ.

కొంత మంది మీ సత్ప్రయత్నము వలన లాభము పొందితే.
కొంతమంది మీకు విరోధులగుదురు.

- ఈ విరోధులు మీ కొరకు భగవంతుడు ప్రసాదించినవారే.
- -- వారి నుండి స్వయముగా రక్షించుకొనుటకు, తప్పులు దిద్దుకొనుటకు అవకాశము లభించును.
- -- అంతేకాక, సంఘర్షణ వలన వచ్చు శక్తి వలన మీరు ఇంకా చురుకుగా ముందుకు వెళ్ళగలరు.

ప్రపంచము నిస్సారమైనది. అందువలన వైరాగ్యమునకు యోగ్యమైనది.



కాని ఆత్మోన్నతి కొరకు కర్తవ్య ధర్మపాలన యందు ఈ వైరాగ్యము అడ్డురాదని మీకు అర్థమై ఉండును.

- వైరాగ్యమును పొందినపుడే మనము అభివృద్ధి మార్గములో తీవ్రముగా ముందుకు వెళ్ళగలుగుదుమనుట సత్యము.

ॐ ఒకవేళ ప్రపంచములో సుఖము లేకపోయినచో స్వతంత్రము, శుద్ధమైన బుద్ధి మరియు ఆనందమయమైన ఆత్మ ఇక్కడకు వచ్చుటకు ఎప్పటికీ తయారుగా నుండదు.

సుఖము యొక్క లోపమే దుఃఖము.

- దుఃఖమనగా వేరే ఏమీ లేదు,
  రాజమార్గమును వదలి ముళ్ళ పొదలలో తిరుగుట దుఃఖము.
- దుఃఖము, వైరము, క్లేశము, కలహము యొక్క అధికాంశ భాగములు కాల్పనికమైనవి.

ఇతరులు మనము ఊహించునంత చెడ్డవారు కాదు.

- మనము మన బుద్ధిని శుద్ధి చేసిన ఎడల,
  కళ్ళ మీద ఉన్న రంగుల కళ్ళజోడు తీసిన ఎడల,
  ప్రపంచము యొక్క నిజ స్వరూపము కనబడును.

అది మంచివారికి మంచిగా,
చెడ్డవారికి చెడ్డగా అద్దమువలె నుండును.

- మన దృష్టి మంచినే చూసి స్నేహపూర్వకముగా వ్యవహరించిన మొత్తము ప్రపంచము తన ప్రేమను మనపై క్రుమ్మరించును.

-- అంతరిక్షలోకముల నుండి ముక్తి పొందిన ఆత్మల అవిరళ ప్రేమ రసధారలను కురిపించును.

చలువ కళ్ళజోడు ధరించిన జ్యేష్ఠ మాసపు మధ్యాహ్నపు ఎండ చల్లగా ఉండునట్లు, సుఖ భావన చేయగనే ప్రపంచములోని ఒక్కొక్క కణము తమ సుఖ శాంతులలోని భాగమును మనకు వదులుచూ వెళ్ళుచుండును.

❀ విషము కలిగిన పురుగునకు విషము,
హంస కొరకు ముత్యాల ఖజానా ఈ ప్రపంచంలో నిండివున్నవి.

-- అట్లే మీ కొరకు కూడా ఆ వస్తువులు తయారుగనున్నవి.

ప్రపంచమును దుఃఖమయముగా, పాపి-అన్యాయము చేయుదానిగా ఊహించిన, మనోభూతము ఆ రూపములోనే ఎదురుగా వచ్చును.

సుఖమయము అనుకొనినపుడు, ఆనందము నిండిన ఫకీరు వలె, కేవలము ఎండు రొట్టెలు మాత్రమే తినినప్పటికీ, చక్రవర్తికి గల ఆనందమును పొందును.

దుఃఖము మరియు పాపము కొంత ప్రపంచములో ఉన్నది.

కాని దుఃఖము సహించుటకు యోగ్యమైనది.
సుఖము యొక్క మహత్యము వెదకుకొనవలసి ఉన్నది.

❀ పాపము అనునది ఆత్మోన్నతికి ప్రధాన సాధనము.

-- పరీక్షించు ఏర్పాటులేని యెడల పండితుడు, మూర్ఖునిలో భేదమేమి ఉండదు.



సృష్టి జడమైనది కావున, మన సుఖదుఃఖముల కారణము ప్రపంచము కాదు అని పై పంక్తుల సహాయము వలన పాఠకులు తెలుసుకొనవలెను.

❀ ప్రతి వ్యక్తి తన కురూపి లేదా సుందర ముఖమును ఉన్నది ఉన్నట్లుగా చూచుటకు ప్రపంచము ఒక అద్దమువలె అతనికి సహకరించును.

-- ప్రపంచము కల్పన మాత్రమే అని తత్త్వ శాస్త్రము యొక్క పై వ్యాఖ్యలో అంతర్గతముగా దాగి ఉన్న మర్మము ఇదే.

ప్రతి వ్యక్తి తన కల్పనను అనుసరించి ప్రపంచమును అర్థం చేసుకొనును.

చాలా మంది అంధులు ఒక ఏనుగును తాకిరి.

తోకను తాకినవాడు దానిని పామువలె,
కాలును తాకినవాడు స్తంభమువలె,
పొట్టను తాకినవాడు పర్వతమువలె అనుకొనిరి.

ప్రపంచమును కూడా ఈ విధముగానే తన దగ్గర ఉన్న ప్రదేశమును చూచి నిర్ధారణ చేయవచ్చును.

మీరు మీ చుట్టుప్రక్కల పవిత్రత, ప్రేమ, సోదరత్వము, ఉదారత, స్నేహము, దయ, మంచి గుణములు గల వాతావరణము తయారుచేసినచో, ప్రక్క వారు తమ చెడ్డ మరియు దుఃఖదాయియైన కల్పనను అనుసరించి ఈ ప్రపంచము చెడ్డ మరియు కష్టప్రదమైనదని అనుకొనినప్పటికి,

- మీకు ఈ ప్రపంచము నందనవనము వలె,
  స్వర్గముకంటె ఉన్నతమైన సోపానమువలె ఆనందదాయక ముగా తయారగును.

## కొన్ని దుఃఖములకు కారణము భగవంతుని కృపయే

సాధారణముగా దుఃఖము పట్ల అందరూ అయిష్టమును చూపెదరు. తమ పనులకు ఫలితముగా లేక భగవంతుని కోపము వలన దుఃఖములు వచ్చునని ప్రజలు అనుకొందురు.

కాని ఈ విషయము పూర్తిగా సత్యము కాదు.

- దుఃఖములకు ఒక కారణము పాపము అనుట సరియైనదే కాని,
  సమస్త దుఃఖములు పాపము వలన వచ్చుననుట సరికాదు.
- ఈశ్వరుని కృప కారణముగా, పూర్వ సంచితములైన పుణ్యములు, తపశ్చర్య వలన కూడా దుఃఖములు వచ్చుచుండుట జరుగుచుండును.
- భగవంతునికి ఏ ప్రాణి పట్ల అయినా దయ కలిగి, తన శరణములోనికి తీసుకొనవలెనన్న, శుభ మార్గమున ఉంచవలెనన్నచో, అతనిని భవ బంధముల నుండి. దుష్ప్రవృత్తుల నుండి రక్షించుట కొరకు ఇటువంటి దుఃఖము కలిగించు పరిస్థితులు ఉత్పన్నమగుచుండును.

-- వాటి దెబ్బలు తిని మనిషి తన తప్పు తెలుసుకొని, మత్తు వదలి జాగృతుడగును.



సాధారణమైన కోరికను కూడా వదలలేనటువంటి లోభము, సాంసారిక మోహము, మమత మరియు విషయ వాసనల రుచి ప్రతీ వారికీ ఉండును.

జీవితము వంటి అమూల్య వస్తువును శ్రేష్ఠమైన పనులను చేయుటలో ఉపయోగించవలెనను ఆలోచన ఒకసారి కలిగితే, రెండవ క్షణములో లోభము కలుగు పరిస్థితులు సంభవించును.

వీని కారణముగా సరళమైన ఆలోచనలు ఎగిరిపోయి మనిషి ఎక్కడికక్కడ తుచ్ఛమైన పరిస్థితిలో పడుట జరుగును.

- ఈ విధమైన బురద నుండి వెలికితీయుట కొరకు భగవంతుడు తన భక్తులను దెబ్బకొట్టి నిద్రించువారిని మేల్కొలిపినట్లు చాలా తీవ్రమైన బాధను కలిగించును.

-- ఈ దెబ్బ లేక తీవ్రమైన బాధ మనకు దుఃఖము వలె అనిపించును.

మృత్యువు సమీపమునకు తీసుకొని వెళ్ళు జబ్బు,
స్వజనులలో పరమప్రియమైనవారి మృత్యువు,
అసాధారణమైన దెబ్బ, దుర్ఘటన,
విశ్వసనీయమైన మిత్రుని ద్వారా అవమానము లేదా కృతఘ్నత వంటి మనసును బాధించు సంఘటనలు జరుగుచుండును.

- వాటి బలవత్తరమైన దెబ్బ వలన మనిషి ఉక్కిరి బిక్కిరి అయి, మరల సర్దుకుని తన తప్పును దిద్దుకొనును.

-- చెడు త్రోవను వదలి మంచి మార్గమును అనుసరించును.

✣ ఒక మార్గదర్శకుని వలె మనిషిని ఉత్తమ మార్గమున తీసుకు వెళ్ళుట కొరకు, పూర్వ సంచిత శుభ సంస్కారముల కారణముగా దుఃఖములు వచ్చును.

కాని పాపము వైపు అతని ప్రవృత్తి వెళ్ళుచుండిన ఆ శుభ సంస్కారములు వీటిని తమ మీద ఆక్రమణచేయుటకు వచ్చువానిగా తలంచి తమను రక్షించు కొనుటకు పూర్తి ప్రయత్నము చేయును.

శ్రీ ఏ మనిషి అయినా పాపకార్యము చేయుటకు వెడలుచుండిన, ఆ మార్గములో అతను సఫలము కాకుండా చేసే అనేక అంతరాయములు ఈ శుభ సంస్కారముల కారణముగా కలుగును.

-- ఈ విధంగా అతడు పాపము నుండి రక్షింపబడును.

✣ దొంగతనము చేయుటకు వెళ్ళునపుడు దారిలో పడి కాలు విరిగి అతని దుష్కర్మ పూర్తికానిచో,

-- పూర్వసంచిత శుభ సంస్కారము, పుణ్యఫలము కారణము వలన ఆ విధముగా జరిగినదని అర్థము చేసుకొనవలెను.

ధర్మము చేయుటలో, కర్తవ్య ధర్మము పాలించుటలో అసాధారణ కష్టములు సహించవలసివచ్చును. లోటుపాటులను ఎదుర్కొనవలసి వచ్చును.

ఇంతేకాక దుష్టాత్ములైన ప్రజలు తమ పాపపూరితములైన స్వార్థములకు విఘాతము కలుగుట చూసి ధర్మసేవకు వ్యతిరేకులగుదురు. నానా రకములైన కష్టములను పెట్టెదరు. ఈ విధమైన కష్టములు సత్పురుషులు అడుగడుగునకు సహింపవలసివచ్చును.



✣ ఈ సంచిత పుణ్యము యొక్క, తపశ్చర్య యొక్క సత్యత్వ పరీక్షలో నిలచి బంగారముతో సమానముగా మెరియింపజేయునవి యీ దుఃఖములు.

నిస్సందేహముగా కొన్ని దుఃఖములు పాపముల పరిణామస్వరూపముగా కలుగును.

✣ కాని భగవంతుని కృప వలన, పూర్వ సంచిత శుభ సంస్కారముల వలన, ధర్మసేవ యొక్క తపశ్చర్య వలన కూడా లభించుననుట నిశ్చయము.

శ్రీ ఈ విధముగా మనపైన ఏవైనా ఆపదలు వచ్చినచో, కేవలము మేము పాపులము, అభాగ్యులము, ఈశ్వరుడు కోపించిన వారము అని ఆలోచించవద్దు.

ఆ కష్టము ఏదో మంచిని మనకందించుటకు వచ్చినదని, ఏదో లాభము దాగి ఉన్నదని మన అల్పమైన బుద్ధి ఈ రోజు సరిగా గుర్తించలేకపోవచ్చును.

కొందరు అవినీతి, అత్యాచారములు చేసి ఎవరో ఒక నిర్దోషియైన వ్యక్తిని బాధించెదరు. శోషిత, పీడిత మరియు అన్యాయములకు బలి అయిన ఆ వ్యక్తి దుఃఖము పొందును. అత్యాచారి భవిష్యత్తులో దానికి దండన అనుభవించును. కానీ ఈ సమయములో నిర్దోషి కష్టమును అనుభవింపవలసివచ్చును.

ఇటువంటి సంఘటనలలో కలిగిన దుఃఖమును, దానిని పొందిన వ్యక్తి యొక్క కర్మ ఫలితమని చెప్పబడదు.

చదువు అభ్యసించునపుడు విద్యార్థి తగినంత కష్టపడును. తల్లి పిల్లలను పెంచుటకు కష్టపడును.

తపస్వి లేక సాధు పురుషులు లోక కళ్యాణమునకు, ఆత్మోన్నతి కొరకు నానా విధములైన దుఃఖమును పొందును.

- ఈ విధముగా స్వేచ్ఛగా స్వీకరించు కష్టము మరియు బాధ్యత పూర్తి చేయుటలో వచ్చు కష్టములు, సంఘర్షణలు మొదలగు వానిని దుష్కర్మల ఫలితమని చెప్పబడదు.
- ఆనందము అనుభవించు ప్రతివారు పూర్వజన్మలో ధర్మాత్ములు, కష్టములు అనుభవించు ప్రతి వ్యక్తి పూర్వజన్మ పాపియని చెప్పుట ఉచితము కాదు.

-- ఇటువంటి భావన అనుచితము మరియు భ్రమ పూర్ణము.

ఈ భ్రమ ఆధారముగా ఏ వ్యక్తీ తనను చెడుగా అనుకొనుట, ఆత్మగ్లాని పొంది తనను నీచుడని లేదా నిందితుడని అనుకొనెడి అవసరము లేదు.

- కర్మమార్గము చాలా లోతైనది.
  దానిని మనము సరిగా తెలిసికొనలేము.
  అది కేవలము పరమాత్మకు మాత్రమే తెలియును.
- మనము మన కర్తవ్యము మరియు బాధ్యతను పూర్తిచేయుట కొరకు ప్రతి క్షణము ప్రయత్నశీలురము మరియు జాగరూకులమై ఉండవలెను.

-- సుఖదుఃఖములను ధైర్యముగా స్వీకరించవలెను.




- మనిషి యొక్క బాధ్యత తన కర్తవ్య ధర్మమును పాలించుటయే.

జయాపజయములు లేదా సుఖ దుఃఖములకు
అనేక కారణములు ఉండును.

వాటిని గురించి ఎవరికీ సరిగా తెలియదు.

✣☆✣



❀✡❀

- చిత్రగుప్తుడు నిస్సందేహంగా ప్రతి ప్రాణి యొక్క ప్రతి పనిని ప్రతి క్షణం విశ్రాంతి లేకుండా తన చిట్టాలో లిఖించును.
- -- వాస్తవానికి మన యొక్క లోపలి మనస్సే నిరంతరము "చిత్ర గుప్త దేవత" యొక్క పని చేస్తూవుంటుంది.
- -- ఏ కొంచెమైనా మంచి లేక చెడు పనులు మనం చేసిన యెడల, దాని యొక్క సూక్ష్మ చిత్రములు గీయబడి మన లోపల ప్రోగు చేయబడును.

❀✡❀

- ప్రపంచములో కోటీశ్వరునికి ఎక్కువ ప్రతిష్ఠ ఉండును. కాని అతని మనస్సులో లోభము ఉన్న యెడల, చిత్రగుప్తుని సభలో అతడు భిక్షగాని వలె లెక్కింపబడును.
- -- ఒక భిక్షగాని మనసు ఉన్నతమైనది అయినచో, అతడు వేల మంది చక్రవర్తులకు చక్రవర్తిగా లెక్కింపబడును.
- ఈ విధంగా మనిషి ఏ పని చేసినా, అది ఏ విధమైన కోరికను అనుసరించి చేయుచున్నాడో, ఆ కోరిక యొక్క మంచి, చెడులను అనుసరించి అతడు లెక్కించబడును.
- మంచి భావనతో ఉరిశిక్షను అమలుపరుచు తలారి కూడా పుణ్యాత్ముడిగా లెక్కింపబడును.
- -- తిలకధారియైన పండితుడు మనస్సులో దుష్టభావములను కలిగివుంటే, అతడు పాపిగా లెక్కింపబడును.



❀✡❀

- అన్ని రకములైన దుఃఖములు స్వయముగా పిలుచుట వల్లనే వచ్చును అని "పంచాధ్యాయి" తెలియజేయుచున్నది.
- జీవుని వెనుక అతని కర్మలను అనుసరించి ఫలము తయారు చేయు ఒక కఠోర వ్యవస్థ ఏర్పాటు చేయబడియున్నది.
- చెడు పనుల యొక్క సంస్కారము స్వయముగా నాటిన ముళ్ళ పొదవలె తనకే దుఃఖ కారణముగా తయారగును.

❀✡❀

- మానసిక దుఃఖముల ఉద్దేశ్యము మనస్సులో ఉన్న ఈర్ష్య, కృతఘ్నత, స్వార్థము, క్రూరత్వము, నిర్దయ, మోసము, అహంకారము, గర్వము మొదలగునవి పోగొట్టుటయే.
- -- ఆత్మపై పేరుకొని ఉన్న ప్రారబ్ధ కర్మల పాపపు సంస్కారములను తొలగించుటకు దుఃఖములు వచ్చును.

❀✡❀

- సమస్త దుఃఖములు పాపము వలన వచ్చుననుట సరికాదు.
- భగవంతునికి ఏ ప్రాణి పట్ల అయినా దయ కలిగి, అతనిని దుష్ప్రవృత్తుల నుండి రక్షించుట కొరకు దుఃఖము కలిగించు పరిస్థితులు ఉత్పన్నమగుచుండును.
- -- వాటి దెబ్బలు తిని మనిషి తన తప్పు తెలుసుకొని, మత్తు వదలి జాగృతుడగును.

❀✡❀